




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 21 నవంబర్ 2025


# పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలి....

### -డిపిఆర్ఓ గౌస్,-గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డిపిఆర్ఓ



**ఖమ్మం (సూర్య బ్యూరో):** పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలని డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ అన్నారు.డిపిఆర్ఓ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల మన వ్యక్తిత్వం పెరుగుతుందని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో పుస్తక పఠనం అలవాటు పెంచాలని అన్నారు. పుస్తకాలు జ్ఞాన ధనాగారాలని, పుస్తకాలు లభించే గ్రంథాల యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయంలో ఉద్యోగార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలు ఏర్పాటు చేశామని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పుస్తకాలు మనసుకు దివిటీలని, భవిష్యత్ తరాలు జ్ఞానం వైపు నడవాలంటే ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా నిలవాలని డిపిఆర్వో తెలిపారు.గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ,





విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కటుకోజ్వుల రమేష్ రచించిన మరో గ్రంథాలయ ఉద్యమం కవితను డిపిఆర్వో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ

2లో

## ఛాంబర్ విజయం
# స్ఫూర్తిగా ముందుకు సాగండి

### -మున్నూరు కాపులకు ఆర్ జె సి కృష్ణ పిలుపు





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు11 మందికి9 మంది వివిధ పదవులకు ఎన్నిక ద్వారా, మరికొంతమంది

2లో

# సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి....

-రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
-3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం
-గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్






**ఖమ్మం (సూర్య బ్యూరో):** గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ,

2లో

# నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయింపు....

### -అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి,-ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):** నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస

2లో

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీకి శుభాకాంక్షలు

### : దేవకి వాసుదేవ రావు



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో దిగుమతి శాఖ ఈసీ మెంబర్గా ఎన్నికైన జంగిలి రమణ ను బిజెపి రాష్ట్ర కోశాధికారి శ్రీ దేవకి వాసుదేవ రావు నివాసానికి వెళ్లి వారిని ఆత్మీ యంగా కలిశారు . ఈ సం దర్భంలో దేవకి వాసుదేవ రావు రమణని శాలువాతో సత్కరించి , ఎన్నికల్లో విజ యం సాధించినందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా వాసుదేవ రావు మాట్లాడుతూ.. కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శి మరియు ఇతర సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు . ఖమ్మం వ్యాపార వర్గం కోసం ఎన్నికైన నూతన కార్యవర్గం దృఢ సంకల్పంతో చాంబర్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి . ఐక్యతే బలమే అభివృద్ధికి మంత్రం అన్నట్లుగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా , వాణిజ్య వర్గం సమిష్టి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు . కొత్త కమిటీ సభ్యులు ఆధునిక సాంకేతికతను వినియోగించి ,

2లో

# బిఛాంబర్ విజయం స్ఫూర్తిగా ముందుకు సాగండి

మొదటిపేజీ తరువాయి

ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షనీయమని ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో మున్నూరు కాపులు ఐక్యంగా సత్తా చాటాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపునిచ్చారు .చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు కులస్తుల సన్మాన కార్యక్రమం గురువారం సాయంత్రం త్రీ టౌన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఆయన నివాసం లో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన మెంతుల శ్రీశైలం, మలిశెట్ వెంకన్న (గీత) , బైరిశెట్టి శ్రీనివాసరావు (టక్ శ్రీను) , యర్రా అప్పారావు, బాసా మల్లికార్జున్, జంగిలిరమణ, వాసంశెట్టి రామారావు, మాటేటి కిరణ్ , మాటేటి రాకేష్ లను మిగతా నాయకులతో కలిసి కృష్ణ ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో కూడా మున్నూరు కాపులు పోటీచేసిన చోట మిగతా బీసీలను కలుపుకొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు.రాజకీయ పార్టీలు కూడా మున్నూరు కాపులకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని,అప్పుడే తమ మద్దతు వారికి ఉంటుందని స్పష్టం చేశారు.చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపులకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొత్తా సీతారాములు,ములగుండ్ల శ్రీహరి,కనకం జనార్దన్, తోట రామారావు,మాటేటి నాగేశ్వరరావు,రాకం శ్యామ్, చౌడపువెంకటేశ్వర్లు, ఉప్పు మోహన్ రావు, నూనె శశిధర్,యువజన నాయకులు మాటేటి రవి,17వ డివిజన్ అధ్యక్షులు పగడాల మోహన్రావు 27వ డివిజన్ అధ్యక్షులు మూగల శ్రీనివాసరావు 28వ డివిజన్ అధ్యక్షులు నాయిని నరసింహారావు 29వ డివిజన్ అధ్యక్షులు ఎర్ర అశోక్ 31 డివిజన్ అధ్యక్షులు శెట్టి రమేష్ 32వ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ 33 వ డివిజన్ అధ్యక్షులు మార్త నరసింహారావు 34వ డివిజన్ అధ్యక్షులు కోయిల వీరభద్రం 35వ డివిజన్ అధ్యక్షులు వెన్న పండు 36వ డివిజన్ అధ్యక్షులు వెనిగల భాస్కర్ 46వ డివిజన్ అధ్యక్షులు కనకం భద్రయ్య 47వ డివిజన్ అధ్యక్షులు మాటేటి రామారావు 48వ డివిజన్ అధ్యక్షులు శాబాసు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి....

మొదటిపేజీ తరువాయి

ఓటర్ జాబితా తయారీపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొనగా, కలెక్టరేట్ నుంచి పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలను కుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాలు ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళికలు అందించాలని అన్నారు.పంచాయతీ తుది ఓటర్ జాబితాకు సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించి, ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘనపై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ



అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, వార్డులకు సంబంధించి రిజర్వేషన్ ప్రక్రియ ఖరారు చేసి చెక్ చేసుకోవాలని, ప్రతి వర్గంలో మహిళలకు రిజర్వేషన్ 50 శాతం అమలు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతి అధికారి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారులు విజయలక్ష్మి, రాంబాబు, ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయింపు....

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

మొదటిపేజీ తరువాయి

రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సజావుగా జరగడం లేదని తెలిపారు. జిల్లాలో ఉన్న 71 రైస్ మిల్లుల్లో ఇప్పటి వరకు 63 రైస్ మిల్లర్లు మాత్రమే బ్యాంకు గ్యారంటీ లు సమర్పించారని, మిగిలిన 8 మిల్లులకు ఎట్టి పరిస్థితులలో ధాన్యం కేటాయింపులు జరగవని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. 8 మిల్లులు గతంలో పెండింగ్ ఉన్న రైస్ డెలివరీ పూర్తి చేసి, బ్యాంక్ గ్యారంటీలు సమర్పిస్తే ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు పై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 10 శాతం బ్యాంకు గ్యారంటీ, పెండింగ్ యాసంగి రైస్ డెలివరీ పూర్తి చేయని పక్షంలో రైస్ మిల్లులకు గోడౌన్ ట్యాగ్ చేయడం జరగదని అన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం తీసుకున్న ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా యాసంగి కేటాయింపు తీసుకోవాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సీజన్ లో 2 నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లర్లకు కేటాయించాల్సి ఉంటుందని, దీనికి అనుగుణంగా మిల్లర్లు కొల్లేటరల్ బ్యాంకు గ్యారంటీ సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైస్ డెలివరీకి సంబంధించి గోదాముల సమస్య పరిష్కారం కోసం నూతన గోదాముల నిర్మాణం చేపట్టామని అన్నారు. రైస్ మిల్లులకు ఉన్న వివిధ సమస్యల సంబంధించి దరఖాస్తులు అందిస్తే ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి సీజన్ 1,70,000 మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుందని, ఇక్కడ గోదాముల ప్లేస్ సరిపోయేంత లేదని అన్నారు. గోడౌన్ సమస్య వల్ల దూర ప్రాంతాలకు బియ్యం డెలివరి సమయంలో రవాణా ఖర్చులు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, మిల్లర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డ్ ఉద్యోగుల ఆరోగ్య భీమాపథకంపై అవగాహన సదస్సు





ఖమ్మం (సూర్య బ్యూరో):
హెూంగార్డు ఉద్యోగుల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ ఉన్నతాధికారులు బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. యాక్సిస్ బ్యాంక్, బజాజ్ అలియాంజ్ సాధారణ భీమా భాగస్వామ్యంలో తక్కువ ధరలో 33 లక్షల ఆరోగ్య బీమా పథకం ద్వారా హెూంగార్డ్ ఉద్యోగులు పొందే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని పోలీస్ హెడ్ క్వాటర్స్ లోని కళ్యాణ మండపంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి నిర్వహించారు. కార్యక్రమంలో ఏఆర్ ఎసిపి సుశీల్ సింగ్, నరసయ్యఆర్ఐ సురేష్ పాల్గొన్నారు.

# పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలి .... డిపిఆర్ఓ గౌస్

మొదటిపేజీ తరువాయి

కార్యదర్శి కె. కరుణ కుమారి, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెవిఎస్ఎల్ఎన్. రాజు, కార్యదర్శి ఎం.డి. ఇమామ్, ఉద్యోగులు జె. భాస్కర్, సిహెచ్. శ్రీనివాస్, వి. అఖిల్, ఎం. రోహిత్, ఎస్. లలిత కుమారి, కె. విజయకుమారి, బి. నాగలక్ష్మి, ఎం. సుమలత, కె. రవిబాబు, బి. బాబు, అధికారులు, పాల్గొన్నారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీకి శుభాకాంక్షలు

## : దేవకి వాసుదేవ రావు

మొదటిపేజీ తరువాయి

ఎంఎస్ఎంఈ లు మరియు వ్యాపారులకు అవసరమైన మార్గదర్శకత్వం , వర్క్‌షాప్‌లు , సలహా సేవలను అందించడం ద్వారా వ్యాపార వర్గాన్ని బలపరచాలి అని సూచించారు . చాంబర్ – వ్యాపార వర్గానికి వేదిక వాణిజ్య సమస్యలు , అభివృద్ధి ప్రణాళికలు , పెట్టుబడుల అవకాశాలను సమన్వయపరిచే వేదికగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎప్పుడూ కీలక పాత్ర పోషించిందని , కొత్త కమిటీ ఈ బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలి అని ఆయన అభిప్రాయపడ్డారు . వాణిజ్యవర్గ ఐక్యత , నిబద్ధత మరియు సామర్థ్యం మాత్రమే అభివృద్ధికి దారి చూపుతాయని అన్నారు . నూతన కమిటీకి వారు చేసినసూచనలు ఛాంబర్ భవనాన్ని ఆధునికీకరించి , సభ్యులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలి . పరిశోధన విభాగాన్ని ఏర్పాటు చేసి , వ్యాపార అవగాహన , మార్కెట్ విశ్లేషణలను అందించాలి . యువ వ్యాపారులకు మార్గదర్శనం , ఎంఎస్ఎంఈ లకు సంబంధించిన ప్రభుత్వ పథకాల సదుపాయం వంటి కార్యక్రమాలను కొనసాగించడం అత్యంత ముఖ్యం వారు అభిప్రాయపడ్డారు . కొత్త కమిటీ శాంతి , ఐక్యత , వినియోగదారుల సేవ మరియు వ్యాపార అవకాశాలను పెంపొందిస్తూ , ఖమ్మం వ్యాపార వర్గానికి శక్తివంతమైన ముందడుగు వేస్తుందని విశ్వసిస్తున్నాం అని వారు అన్నారు

# స్కూల్ ఆటో పేరుతో విద్యార్థులను పరిమితి మించి ఎక్కిస్తే సహించేది లేదు



ఖమ్మం (సూర్య బ్యూరో):
స్కూల్ ఆటో పేరుతో విద్యార్థులను పరిమితి మించి ఎక్కిస్తే సహించేది లేదని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గురువారం పాఠశాలల వాహనాలను ట్రాఫిక్ పోలీసులు తనిఖీ చేశారు. ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులు, స్కూల్ బ్యాగులు, లంచ్ బాక్సులు, వాటర్ బాటిళ్లతో కిక్కిరిసిపోయి ప్రయాణిస్తున్నారని గుర్తించి జరిమానా విధించారు. ఇలా ప్రయాణాలు చేయటం సరైంది కాదని.. చిన్న పొరపాటు జరిగినా ఘోరం తప్పదని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం కూడ రోడ్డు భద్రతా నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించటమే అని అన్నారు. ఈ రకమైన నిర్లక్ష్యపు రవాణా పద్ధతుల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనే విషయన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని సూచించారు.

# ఎంపీ వద్దిరాజు అక్రమ కేసులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడరు

## -చోటా భాయ్ రేవంత్ రెడ్డి అడగ్గానే బడే




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
భాయ్ ప్రధాని నరేంద్రమోడీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుపై ప్రాసిక్యూషనుకు అనుమతినిచ్చారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.ఫార్ములా ఈ- కార్ రేస్‌తో ఏసీబీకి ఏ మాత్రం సంబంధం లేదన్నారు.ఈ కేసులో కేటీఆర్ గతంలో మూడు సార్లు ఏసీబీ ముందు కేటీఆర్ హాజరయ్యారని,లై డిటెక్టర్ పరీక్షకు కూడా సిద్ధమని ప్రకటించడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎంపీ రవిచంద్ర గురువారం సాయంత్రం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, మాజీ మంత్రి గంగుల కమలాకర్ తదితరులతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు.ఫార్ములా ఈ-కారు రేస్ కేసు లొట్టపీసు కేసు అని కేటీఆర్ చెప్పారన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం లేక రేవంత్ రెడ్డి "డైవర్షన్ పాలిటిక్స్" చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.కాంగ్రెస్ సర్కార్ కు బీజేపీ నాయకుల సహకారం ఎట్లా అందుతున్నదో ప్రజలకు తేటతెల్లంగా తెలిసిపోయింద న్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని ఆధారాలతో సహా కేంద్ర ఎన్నికల సంఘానికి ఎన్ని ఫిర్యాదులు చేసినా కూడా పట్టించుకోని సందర్భాలను ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.కాంగ్రెస్ పార్టీకి బీజేపీ బీ టీమ్ గా మారిందని,బీఆర్ఎస్ ను,ప్రాంతీయ పార్టీలను చిదిమేసే ప్రయత్నం కాంగ్రెస్,బీజేపీ లు కలిసి చేస్తున్నాయని ఎంపీ వద్దిరాజు చెప్పారు.బీహార్ లో ఆర్జేడీని,ఢిల్లీలో ఆప్ ను అణగదొక్కాయన్నారు .హైదరాబాద్ నగరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఫార్ములా ఈ-




కార్ రేస్ కు కేంద్ర మంత్రులు కూడా హాజరైన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ఆ రేస్ విజయవంతం కావడంతో హైదరాబాద్ నగర ప్రతిష్ఠ మరింత పెరిగి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా తరలి రావడం జరిగిందన్నారు.ఆ స్ఫూర్తితో ఇక వరుసగా ప్రతి ఏటా కూడా ఈ రేస్ నిర్వహించాలని సంబంధిత శాఖ మంత్రిగా కేటీఆర్ భావించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.
ఫార్ములా ఈ రేస్ లో లావాదేవీలు,నగదు మార్పిడి జరుగలేదని,డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటున్నారని,అది ఒక అలవాటుగా మారిందని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు.కాంగ్రెస్ సర్కార్ తప్పిదాలకు వ్యతిరేకంగా పోరాడే విషయంలో బీఆర్ఎస్ వెనక్కి తగ్గదని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.చోటా భాయ్ చెప్పగానే బడా భాయ్ ఈడీని ప్రయోగిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని కేసులు బనాయించినా బీఆర్ఎస్ శ్రేణులు భయపడబోరని, న్యాయవ్యవస్థపై అపార గౌరవం ఉన్న తాము న్యాయస్థానంలోనే తేల్చుకుంటామని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# రిమోట్ కంట్రోల్‌తో తూకంలో రైతులను మోసం

## చేస్తున్న దళారుల పై పిడి యాక్ట్ నమోదు చేయాలి

### -తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ

**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:**
పత్తి, మిర్చి ఎలక్ట్రిక్ కటాలు రిమోట్ కంట్రోల్ తో తూకం తక్కువ చూపించి రైతులను వరుస గా మోసం చేస్తున్న దళారుల పై పిడి యాక్ట్ నమోదు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.గురువారం ఖమ్మం రైతు సంఘం ఆఫీస్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశం లో రమేష్, రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక గ్రామాల్లో రైతులు నుంచి పత్తి, మిర్చి కొనుగోలు చేస్తూ ఎలక్ట్రిక్ కోటాల్లో తూకం రిమోట్ కంట్రోల్ తో తక్కువ చూపుతూ మోసం చేస్తున్న దళారుల పై పిడి యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అసలు పంటలు దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు అని ప్రభుత్వ కొనుగోలు, వ్యవసాయ మార్కెట్లో తక్కువ ధరలు రైతులు తమ ఇండ్లు వద్ద వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు కి మొగ్గు చూపుతున్నారు అని దీని అసార చేసుకుని




దళారులు రైతులను భారీగా మోసం చేస్తున్నారని రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా సాహెబ్, వాసిరెడ్డి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు కుసుపూడి మధు, సొసైటీ డైరెక్టర్ తాటికొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 17 ఖో ఖో జిల్లా జట్లు ఎంపిక

**కల్లూరు నవంబర్ 20( సూర్య న్యూస్)**
ఖమ్మం జిల్లా అండర్ 17 ఖో ఖో బాల బాలికల జట్ల ఎంపికను కల్లూరు మినీ స్టేడియం నందు గురువారం నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి 150 మంది క్రీడాకారులు ఎంపికలో పాల్గొన్నారు. వీరిలో అత్యంత ప్రతిభ కనపరిచిన బాల బాలికలను ఎంపిక చేయడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలకు ఈ జట్లను ఎంపిక చేశారు. సమైక్య కార్యదర్శి వై రామారావు, విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత, ఆర్గనైజింగ్ సెక్రటరీ బీమా, పసుపులేటి వీరరాఘయ్య సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులను ప్రకటించారు .ఈ ఎంపికలకు సెలక్షన్ కమిటీ మెంబర్స్ పి నరసయ్య, ఎస్ రామారావు, నక్క వెంకటేశ్వర్లు, కృష్ణ పవన్ కుమార్, వి కృష్ణారావు, వి రాజకుమారి ,ఎస్కే రంజాన్, జి



రమాదేవి ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించారు .ఈ ఎంపికలకు గౌతమ్, గోపి ,శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు సహకరించారు. క్రీడల్లో పాల్గొనటానికి వచ్చినటువంటి 150 మంది క్రీడాకారులకు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఖమ్మం వారు ఉచిత భోజనం ఏర్పాటు చేశారు.

# త్రివేణి విద్యార్థికి ఇంటర్నేషనల్ డాన్స్ & మ్యూజిక్ ఫెస్ట్ -25 లో ఘనంగా సన్మానం








**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ మరియు సిరి ఆర్ట్స్ అకాడమీ వారు సంయుక్తంగా నిర్వహించన ఇంటర్నేషనల్ డాన్స్ - మ్యూజిక్ ఫెస్ట్ -25 లో ఖమ్మం త్రివేణి పాఠశాల 8వ తరగతికి చెందిన లక్ష్మీ తేజస్విని కి సంగీత కిరణం అవార్డు సాధించింది. కార్యక్రమం అనంతరం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీ తేజస్విని ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి లక్ష్మీ తేజస్విని ని అభినందించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సరస్వతిని పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు..



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
తొలి తరం ఉద్యమ కారులు కీర్తి శేషులు వనిగళ్ళ నరసింహారావు సతీమణి సరస్వతి గారిని పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు.. స్థానిక టి ఆర్ ఆర్ హాస్పిటల్ నందు కాలు సర్జరీ చేపించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు తెలంగాణ విఠల్ అమ్మని పరామర్శించి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు..ఈ కార్యక్రమంలో శెట్టి రంగారావు మరియు దేవిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

# పల్లెల్లో ఇందిరమ్మ ఇల్లుతో సొంతింటి కల నెరవేరుతుంది

-పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ నాగరాజు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పల్లెల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం తో సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు పేర్కొన్నారు.మండలం లోని మంగాపురంతండా గ్రామంలో ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పదేళ్ల లో ఒక్క ఇంటిని కూడ ఇవ్వకుండా గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని అన్నారు.కానీ తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేదలు ప్రభుత్వం కు రుణపడి ఉంటారని అన్నారు.గృహ ప్రవేశం సందర్భంగా లబ్ధిదారుల ఆనందం కళ్ళల్లో చూసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్ననాయక్, సునీల్ నాయక్,హరి,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన సదస్సులు

– విజయవంతంగా ముగిసిన చైల్డ్ రైట్స్ కన్వన్షన్ సదస్సులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం ఉప్పలచిలక గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో వారం రోజులు జరిగిన చైల్డ్ రైట్స్ కన్వెన్షన్ వీక్స్ గురువారం ముగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిడబ్ల్యూ ఓ, డబ్ల్యూ సి డి అండ్ ఎస్సీ జిల్లా బాలికల రక్షణ యూనిట్ (డిసియుడి) ఖమ్మం.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు బాలల హక్కుల సదస్సుని నిర్వహించారు. దీనిలో భాగంగా పిల్లల హక్కులు, భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ తెలిపారు. బాలల హక్కులపై అవగాహన, సేఫ్ టచ్ అండ్ సేఫ్ టచ్ పై అవగాహన, చదువుకి దూరంగా ఉన్న పిల్లలను పాఠశాలకు తీసుకువచ్చేలా అవగాహన, బాల్య వివాహాలపై వాయిస్ ఆఫ్ చిల్డ్రన్ వంటి కార్యక్రమాలను వారం రోజులు పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు కంపెనీల నుంచి వెంటనే అగ్రిమెంట్ చేయించాలి

## సీపీఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి



**కల్లూరు నవంబర్20(సూర్య న్యూస్)**

కల్లూరులో సీపీఎం పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అధిక వర్షపాతం కారణంగా పత్తి పంట దిగుబడి బాగా తగ్గి రైతులు నష్టపోయారు.పత్తి పంట స్తానంలో రైతులు మొక్కజొన్న పంట వేస్తున్నారు ,రాశీ,బేయర్ వంటి అనేక కార్పోరేట్ కంపెనీలు రైతులతో అగ్రిమెంట్ చేయకుండా మొక్కజొన్న విత్తనాలను రైతులు సాగు చేస్తున్నారాని, కాబట్టి రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు కంపెనీలతో అగ్రిమెంట్ చేయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ శాఖ అధికారులు తెలిసి కూడా తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అగ్రిమెంట్ చేయమని అడిగితే రైతులకు విత్తనాలు ఇవ్వలేదని ఆయన అన్నారు.కల్లూరు మండలం లో ఇప్పటికే దాదాపు రెండు వందల ఎకరాల్లో మొక్కజొన్న పంట విత్తనాలు వేశారని అట్టి రైతులకు వెంటనే అగ్రిమెంట్ చేయించాలని లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అధికారులను హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గం సభ్యులు తన్నీరు క్రిష్ణార్జునరావు,శీలం పకీరమ్మ,మండల కమిటీ సభ్యులు తన్నీరు క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి సన్నిధికి పాదయాత్రగా భక్తులు



**కల్లూరు నవంబర్20(సూర్య న్యూస్)**

మండల పరిధి పేరు వంచ గ్రామం నుండి ఎర్రుపాలెం మండలం జమలాపురం లో కొలువై యున్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం పాదయాత్రగా భక్తులు వెళ్లారు. ఇనపాల పుల్లమ్మ ఆధ్వర్యంలో భక్త బృందం జమాలపురానికి కాలినడకన వెళ్లారు. పేరువంచ గ్రామం పాడి పంటలతో శూభిక్షముగా విరాజిల్లా లని తలపెట్టిన ఈ బ్రోహొత్తరమైన కార్యక్రమాన్ని పేరువంచ,ముగ్గువెంకటాపురం గ్రామ పంచాయితీ ల మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాస రావు సోదరుడు సీనియర్ నాయకులు కొండపల్లి రాధాకృష్ణ జెండా ఊపి ప్రారంభించి భక్తులతో కలిసి కొంత దూరం పాదయాత్ర లో పాల్గొన్నారు.భక్తులు చేసే పాదయాత్ర దిగ్విజయం గా జరగాలని, పాదయాత్ర చేస్తున్న భక్తులు యెక్క కోరికలు తీరాలని కోరారు.మార్గం మధ్యలో తీసుకోవల్సిన జాగర్తలు తెలయచేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా భక్తులు, పిల్లలు తరితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంటి జన్మదిన వేడుకలు



**కామేపల్లి సూర్య (మేజర్ న్యూస్):**

నగరంలోనీ శుక్రవార పేట ప్రాంతానికి చెందిన యూత్ లీడర్ ఎండీ వాజిద్ (చంటి) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవార పేట సెంటర్ నందు యువకులు కేక్ కట్ చేసి చంటి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సుమారు వందమంది యువకులు చంటి పుట్టినరోజు సందర్భంగా తలసేమియా పిల్లలకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ... పుట్టినరోజు వేడుకల పేరుతో ధనం వృధా చేయకుండా, తోటి వారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు తన పుట్టినరోజున రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదములు తెపారు.ఈ కార్యక్రమం నిర్వాహకులు మున్నా, అజిమ్, అభిద్ తదితరులు పాల్గొన్నారు...

# మంత్రిని కలిసిన నూతన చాంబర్ ప్రతినిధులు



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఛాంబర్ ఆఫ్ కామర్స్ ,ఖమ్మం కు నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి సోమ నర్సింహారావు (జీ వై నరేష్ ), ఉపాధ్యక్షుడు బత్తిన నర్సింహారావు (బి ఎన్), కోశాధికారి తల్లాడ రమేష్ గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి చాంబర్ కొత్త కార్యవర్గాన్ని అభినందిస్తూ, ఖమ్మం వ్యాపారాభివృద్ధికి ,వాణిజ్య రంగాల అభివృద్ధికి ఛాంబర్ కీలకపాత్ర పోషిస్తుందని, కొత్తగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులు మరింత సేవాభావంతో పని చేసి వ్యాపార వర్గాల సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని సూచించారు. నూతన పాలక వర్గ సభ్యులు తమను ఆశీర్వదించిన మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వ్యాపార వేత్తల కోసం పారదర్శకతతో, నిబద్ధతతో పని చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# కొమ్మి నేపల్లి పాఠశాలను సందర్శించిన రాష్ట్ర కే జీ బీ వీ

**-జాయింట్ డైరెక్టర్.**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్మినేపల్లి ను తెలంగాణ రాష్ట్ర కేజీబీవీ జాయింట్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస చారి గారు సందర్శించినారు. పాఠశాల పరిశుభ్రత, ప్రత్యేక కార్యక్రమం ప్రణాళికలో చేసిన పనులను పరిశీలించినారు. పదవ తరగతి పిల్లలతో సంభాషించి విద్య అందు ఎలా ఆసక్తి పెంచుకోవాలో చిన్నయ్య సూరి కథను చెప్పి వారిని ప్రేరేపించి నారు. అనంతరం అటల్ ట్రింకరింగ్ ల్యాబ్ లో ఆరవ తరగతి పిల్లలు కనబరచిన ఆటో డ్రాయింగ్ ప్రదర్శన చూసి మెచ్చుకున్నారు. త్రీడీ ప్రింటింగ్ లో 9వ తరగతి విద్యార్థులు ప్రింట్ చేసిన నమూనాలను తిలకి ంచారు.. తదుపరి మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. చివ రగా కొమినేపల్లి ఉన్నత పాఠశాల బోధన మరియు బోధన సిబ్బందితో గ్రూప్ ఫోటో దిగినారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ వెంబడి ఖమ్మం జిల్లా చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీ ప్రవీణ్ గారు మరియు పాం శాల హెచ్‌ఎం పి జ్యోతి గారు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# మండలంలో పర్యటించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా





**కల్లూరు నవంబర్ 20 ( సూర్య న్యూస్)**

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గురువారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పుల్లయ్య బంజర, తూర్పులోకారం గ్రామంలో పర్యటించారు. పుల్లయ్య బంజర్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, అక్కడ రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోడల్ ప్రాజెక్టు కింద తూర్పులోకారం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులకు తగు సూచనలు చేశారు. తూర్పులోకారం అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసి చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారాల గురించి అడిగి తెలుసుకున్నారు అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహం స్లాబ్ సందర్భంగా కుటుంబ సభ్యులతో ప్రార్థన

**-యెహోవా ఇల్లు కట్టించని ఎడల కట్టు వాని ప్రయాసం వ్యర్థం**

**-స్థానిక సంఘ కాపరి పాస్టర్ వడ్లముడి డేవిడ్ రాజు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన గట్టిగుండ్ల విజయ్ - శిరీష కు ప్రభుత్వం అందించిన నూతన గృహం కు స్లాబ్ ఏర్పాటు చేయటం జరిగింది.నూతన గృహం స్లాబ్ సందర్భంగా స్థానిక సంఘ కాపరి వడ్లమూడి డేవిడ్ రాజ్ ప్రత్యేక ప్రార్థన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా దైవజనుడు మాట్లాడుతూ... యెహోవాయందు భయభక్తులు గల వారి గృహాల చుట్టూ ఆయన దూతలు కావలి ఉండి వారిని రక్షిస్తాయని వెల్లడించారు.ఆయనను వెంబడించే వారి చుట్టూ ఆయన బంగారు దేవదూతలు నిత్యం కాపలాగా ఉంటాయని అన్నారు.అడుగుడి మీకు ఇవ్వబడును వెదకుడి మీకు దొరుకునని దేవుని లేఖనాలు సెలవిస్తూ ఉండగా అడిగే వారిగా వెతికే వారిగా ఎల్లప్పుడూ దేవుని కృప కాపుదల నిత్యం తోడు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,సంఘ సభ్యులు,బంధువులు,స్నేహితులు,స్లాబ్ వేసే పనివారు పాల్గొన్నారు.

# చీరలే కాదు రూ.2500 హామీ అమలు చేయాలి

**-రద్దుచేసిన ఆర్టీసీ బస్‌లను పునరుద్దించాలి - ఐద్వా**




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 20)మహిళలకు బతుకమ్మ చీరలే కాదు మహిళలకు ఇచ్చిన రూ.2500 హామీని అమలు చేయాలని ఐద్వా వైర డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. గురువారం సురపాక ధనమ్మ అధ్యక్షతన కారేపల్లిలో జరిగిన ఐద్వా సమావేశంలో ఉమావతి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు ను ప్రభుత్వం మరిచిందన్నారు. మహిళలను లక్షాధికారులు చేసే మహాలక్ష్మి పథకం అమలుకు నోచుకోలేదని, అమలు చేస్తున్న ఉచిత బస్ ప్రయాణం పల్లెవాసులకు అందటం లేదన్నారు. బస్సుల సంఖ్య తగ్గించడంతో ప్రయాణం కష్టతరంగా మారిందన్నారు. కారేపల్లి మండలంలో ఖమ్మం-గాదెపాడు, ఖమ్మం -చీమలపాడు బస్‌లను రద్దు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఉచిత ప్రయాణం నుండి తప్పించుకోవటానికే ఆర్టీసీ బస్‌ల రద్దు చేపట్టారన్నారు. బస్‌లతో రద్దుతో ప్రయాణికులతో పాటు విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు స్పందించి రద్దు చేసిన ఆర్టీసీ బస్‌లను పునరుద్దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతమ్మ, కరపటి రాంబాయమ్మ,ఐద్వా నాయకురాలు మేకల స్వరూప, పోతర్ల సునీత, చల్ల మల్లమ్మ, అజ్మీర జ్యోతి, వజ్జా లక్ష్మి, కేశగాని నీలిమ, హైమావతి, లలితమ్మ, అరుణ, నిర్మల తదితరులు ఉన్నారు.

# కుమార్తె , భార్యపై కత్తితో దాడి : భార్య మృతి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



కుమార్తె భార్యపై కత్తితో భాస్కర్ అనే వ్యక్తి గురువారం ఉదయం దాడికి పాల్పడిన సంఘటనలో భార్య అక్కడికక్కడే మృతి చెందగా కుమార్తె గాయాల పాలైంది. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గట్టయ సెంటర్ లో ని జిఎంఆర్ ఫంక్షన్ హాలు లో మృతురాలు గోగుల వాణి (36) పని చేస్తోంది. దీనికి సమీపంలో అద్దె గృహంలో నివసిస్తుంది ఆమె స్వస్థలం ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం నేరడ గ్రామం. దాడికి పాల్పడి కత్తితో మెడనుకోసిన నిందితుడు భాస్కర్ ఆమె భర్త. వీరిద్దరికీ 9వ తరగతి చదువుతున్న కుమార్తె హర్షవర్ధిని , ఏడవ తరగతి చదువుతున్న మహేంద్ర అనే పిల్లలు ఉన్నారు. గత కొంతకాలంగా భార్యాభర్తలు విడిగా ఉంటున్నట్లు సమాచారం. ఈసంఘటన తో ఆ ప్రాంతంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మృతురాలి బంధువులు అందించిన సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని , కేసు నమోదు చేసుకొని , దర్యాప్తు ప్రారంభించారు. కాగా నిందితుడు భాస్కర్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# మోడల్ స్కూల్ సందర్శించిన అడిషనల్ డైరక్టర్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సంగరేణి(కారేపల్లి నవంబర్ 20)కారేపల్లి మోడల్ స్కూల్ ను మోడల్ స్కూల్ అడిషనల్ డైరక్టర్ శ్రీనివాసచారి గురువారం సందర్శించారు. స్కూల్‌లో లైబ్రరీ, టాయిలెట్స్,స్పోర్ట్ రూమ్, కిచెన్ రూమ్ తనిఖీ చేశారు.లైబ్రరీ, స్పోర్ట్ వస్తువుల వినియోగంపై ఆరా తీశారు. టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.మోడల్ స్కూల్ వసతి గృహం, పాఠశాల పరిసరాలను తిరిగి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అడిషనల్ డైరక్టర్ వెంట ఎంఈవో దుగ్గిరాల జయరాజు, సీఎంవో ప్రవీణ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎలియట్ ప్రేమ్‌కుమార్, ఎంఐఎస్ మోతీలాల్,ఎంసీవో విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ వ్యర్థాలు రోడ్డు వెంట పడవేస్తే జరిమానా

– ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ –అల్ల శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

గ్రానైట్ వ్యర్థాలను ప్రధాన రహదారుల వెంట పారబోస్తే జరిమానా తప్పదని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ అల్ల శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు కమిషనర్ గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు రహదారుల వెంట గత కొంతకాలంగా కొందరు గ్రానైట్ యజమానులు రహదారుల వెంట భారీ వాహనాలతో వ్యర్థాలను తీసుకువచ్చి పడవేయడం జరుగుతుందన్నారు. దీంతో అటువైపుగా ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నట్లు తెలిపారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దృష్టికి వచ్చిందన్నారు. కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఇకనుంచి రహదారుల వెంట గ్రానైట్ వ్యర్థాలను పడవేసే వారికి అక్షరాల రూ.10 వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. కావున గ్రానైట్ క్వారీ




యజమానులు ఈ విషయాన్ని గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లేనియెడల మున్సిపల్ శాఖ తీసుకునే చర్యలకు బాధ్యులవుతారన్నారు.

# పెళ్లిరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ అన్నదానం






మధిర, సూర్య మేజర్ న్యూస్

కందుకూరి జైపాల్ – ప్రవంతి ల పెళ్లిరోజు సందర్భంగా మధిర ఆదరణ సేవ ఫౌండేషన్ లోని వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు పంచి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి జైపాల్ ప్రవంతి కి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పెళ్లిరోజు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఆదరణ ఫౌండేషన్ లో వృద్ధులకు ఒక పూట అన్నదానం ఏర్పాటు చేయాలనుకున్న వారు 9963115303 లో సంప్రదించగలరు.

# శ్రీ చైతన్య స్కూల్, మమిల్లగూడెం, ఖమ్మంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం కార్యక్రమం



ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

శ్రీ చైతన్య స్కూల్, మమిల్ల గూడెం, ఖమ్మం లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ లో భాగంగా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సుజాత రెడ్డి (ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, శ్రీ గర్భ ఫెర్టిలిటీ సెంటర్), విద్యార్థులతో మాట్లాడుతూ శారీరక ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, మానసిక ఆరోగ్యం, రోజువారీ జీవితంలో పాటించాల్సిన స్మార్ట్ లివింగ్ అలవాట్లపై విలువైన సూచనలు అందించారు. ఆమె సందేశం విద్యార్థులను ఎంతో ప్రేరేపించింది. అలాగే, తాను కూడా శ్రీ చైతన్య విద్యార్థినని గర్వంగా గుర్తుచేసుకున్నారు, శ్రీ చైతన్య




అందించిన క్రమశిక్షణ, విలువలు తన ప్రగతికి కీలకమని విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల తరఫున విద్యార్థులకు NASA కిట్స్ ను పంపిణీ చేశారు. ఈ కిట్స్ శాస్త్రీయ ఆలోచన, ప్రయోగాత్మక నేర్పు, అంతరిక్ష శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించేలా విద్యార్థుల్లో ఉత్తేజాన్ని కలిగించాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు , హైస్కూల్ డీన్ ఉమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

–అధ్యక్షురాలుగా జె.జ్యోతి, ప్రధాన కార్యదర్శి టి.గురవయ్య

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన మహాసభలో మండల ఆఫీస్ బేరర్స్ ను ఎన్నుకున్నారు. అధ్యక్షురాలు గా జె.జ్యోతి, ప్రధాన కార్యదర్శి టి.గురవయ్య, ఉపాధ్యక్షులు గా విజయ్‌కుమార్, కె.వెంకటరమణ, కోశాధికారిగా టి.కోటేశ్వరరావు, కార్యదర్శు లు గా వి.మురళీ, డి.అరుణ, బి.ప్రతిమ, బి.శ్రీనివాసరావు, షరీఫ్.




ఎస్.నాగార్జున, మండల అడిటర్గా చిన్న మౌలాలి, కన్వీనర్ గా ఎస్.కె.నవాబ్సాహెబ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో పలు తీర్మానాలను అమోదించారు. ఈ నెల 30 న కల్లూరు లో జరిగే జిల్లా విస్తృత స్థాయి సమావేశం ను విజయవంతం చేయాలని నూతన కార్యవర్గం పిలుపునిచ్చారు.

# ఇంటి పన్ను వసూళ్లలో వేగం పెంచండి...

–ఎంపీడీవో..ఎంపీ ఓ

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి నవంబర్ 20)సింగరేణి మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు గ్రామపంచాయతీలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు,ఇంటి పన్ను వసూళ్లలో వేగం పెంచాలని,నూరు శాతం వసూళ్లు నిర్వహించాల్సిన అవసరం కార్యదర్శులపై ఉందని ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ సూచించారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు.ట్రేడింగ్ లైసెన్సులు రెన్యువల్ చేపిస్తూ, పంచాయతీలోని సైడ్ కాలువలు శుభ్రంగా ఉంచేలా చూడాలని అన్నారు.పంచాయతీ లలోనే ట్రాక్టర్లను గ్రామంలో తిప్పాలని, చెత్త చదారం లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.చాలామంది వరకు కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లలో ముందంజలో ఉన్న కొంత మంది వెనకాల పడి ఉన్నారని. వెనకబడిన వారు పంచాయతీలో పర్యటిస్తూ వసూళ్ల కార్యక్రమం ముమ్మరం చేయాలన్నారు. స్థానిక పంచాయతీలలోనే మల్టీపర్పస్ వర్కర్లతో కలిసి నూరు శాతం పన్ను వసూళ్లు చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## ఇంటి పన్ను వసూళ్లలో వేగం పెంచండి...

–ఎంపీడీవో..ఎంపీ ఓ

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి నవంబర్ 20)సింగరేణి మండల పరిధిలోని గ్రామ పంచాయ తీలలో కార్యదర్శులు గ్రామపం చాయతీలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు,ఇంటి పన్ను వసూళ్లలో వేగం పెంచాలని,నూరు శాతం వసూళ్లు నిర్వహించాల్సిన అవసరం కార్యదర్శులపై ఉందని ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ సూచించారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు.ట్రేడింగ్ లైసెన్సులు రెన్యువల్ చేపిస్తూ, పంచాయతీలోని సైడ్ కాలువలు శుభ్రంగా ఉంచేలా చూడాలని అన్నారు. పంచాయతీ లలోనే ట్రాక్టర్లను గ్రామంలో తిప్పాలని, చెత్త చదారం లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. చాలామంది వరకు కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లలో ముందంజలో ఉన్న కొంత మంది వెనకాల పడి ఉన్నారని. వెనకబడిన వారు పంచాయతీలో పర్యటిస్తూ వసూళ్ల కార్యక్రమం ముమ్మరం చేయాలన్నారు. స్థానిక పంచాయతీలలోనే మల్టీపర్పస్ వర్కర్లతో కలిసి నూరు శాతం పన్ను వసూళ్లు చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.



## పశుసంవర్ధక శాఖ నాలుగో తరగతి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కమిటీ ఎన్నిక

కామేపల్లి (మేజర్ న్యూస్):

పశు సంవర్ధక శాఖ నాలుగవ తరగతి పురుష వల ఉద్యోగుల సంఘం కమిటీని బుధవారం ఎన్నుకోవడం జరిగింది. పశుసంవర్ధక శాఖ పొరుగు సేవల ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా వేల్పుల సుధాకర్, సహాయ అధ్యక్షులు గా ప్రధాన కార్యదర్శి గా వెన్నె బోయిన రవీందర్, కోశాధికారిగా పప్పుల మహేష్ బాబు రోలకంటి ప్రసాద రావు, ప్రచార కార్యదర్శి గా కే. సుధాకర్ ఏం. చంద్రశేఖర్ లను ఎన్నుకొన్నారు.

## అటవీశాఖ అధికారుల వేధింపులు ఆపాలి

- గిరిజనులకు జీవించే హక్కును కల్పించాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు
- తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసీల నిరసన

11లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 21 నవంబర్ 2025

# ప్రాణాలతో.. చెలగాటం..



## ప్లాస్టిక్ పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనం

- పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు
- మున్సిపాలిటీలో పెరుగుతున్న కాలుష్యం
- దుమ్ము..దూళితో ఊపిరి పీల్చుకోలేక పోతున్న ప్రజలు
- డంపింగ్ యార్డుగా ప్రధాన రహదారి





**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**
మణుగూరు మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం తారాస్థాయికి చేరుతోంది.పట్టణం లోని ప్రధాన రహదారిని మురికికూపంగా మార్చారు మున్సిపాలిటీ అధికారులు. ఇప్పటికే సింగరేణి ఉపరితల గనుల నుండి వచ్చే దుమ్ము, దూళితో పాటు బ్లాస్టింగ్ సమయంలో వచ్చే రసాయనాల వాసనలతో ఇబ్బందులు పడుతూ రోగాలబారిన పడుతున్న ప్రజలకు ఇటీవల ఇసుక లారీలతో వచ్చే దుమ్ముతో మరింత ఇబ్బందులు పడుతున్న ప్రజలను ప్లాస్టిక్ వ్యర్థాల పొగ మణుగూరు పట్టణాన్ని కమ్మేస్తోంది. మణుగూరులోని చెత్తను మున్సిపాలిటీ సిబ్బంది అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన డంపుయార్డులో వేయాల్సివుండగా..కానీ అక్కడ డంప్ చేయకుండా సులువుగా ఉన్న మణుగూరు శివారులోనే డంపు చేస్తూ...కంపు చేస్తున్నారు.వర్షాకాలం పేరుతో ఇన్ని రోజులు డంపుయార్డుకు దారిలేదని ఇక్కడే డంపు చేస్తున్నారే కానీ ప్రజలు కంపుతో పడుతున్న బాధలను మాత్రం మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మిగతా 8లో

## ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ఏర్పాట్లను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కొత్తగూడెం సూర్య(మేజర్ న్యూస్)**
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. యూనివర్సిటీ క్యాంపస్ మొత్తం పర్యటించిన కలెక్టర్ అకాడమిక్ బ్లాక్ రిపేర్ వర్క్స్, ఆడిటోరియం మరమ్మత్తులు, బాలుర కామన్ మెస్ మరియు బాలికల హాస్టల్ పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత శాఖలతో వివరంగా చర్చించారు. ఆడిటోరియంలో మౌలిక వసతులు, సీటింగ్ ఏర్పాట్లు, స్టేజ్ సెటప్, లైటింగ్, ఎలక్ట్రికల్ పనులు వంటి అంశాలన్నీ నాణ్యతతో పూర్తవ్వాలని ఆయన సూచించారు.యూనివర్సిటీ పాత, కొత్త భవనాల సుందరీ కరణ, పార్కింగ్ ప్రాంతాల అభివృద్ధి, క్యాంపస్ అంతటా పరిశుభ్రత, లైటింగ్ పనులను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రారంభించే శిలాఫలకం ఏర్పాట్లను కూడా పరిశీలించి, దాని వద్ద ఏర్పాట్లు ఆకర్షణీయంగా, సముచిత మిగతా 8లో

## ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలి




- మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలి
- ఆలయ పరిసరాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేయాలి
- భక్తులకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)**
ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు సజావుగా ప్రశాంతంగా జరిగేలా అధికారులకు అప్పగించిన విధులను అంకితభావంతో కలిసి పనులు చేసి విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.గురువారం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 8లో





## వైభవంగా హజరత్ నాగుల్ మీరా
# మౌలా చాన్ దుల్హా షరీఫ్ ఉత్సవాలు

- దో నెంబర్ బస్తి నుండి బయలుదేరిన నిషానీలు
- పట్టణంలో 12 గంటల పాటు సాగిన హజ్రత్ నాగుల్ మీరా నిషా నీలా జులుష్
- గుర్రపు బగ్గిలపై అమర్చిన నిషానీలకు భక్తుల పూజలు
- చిన్నారులను ఆశీర్వదించిన మాలిక్ లక్ష్మీనారాయణ

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
కులమతాలకు అతీతంగా గత 27 సంవత్సరాలుగా ఇల్లందు పట్టణంలో నిర్వహిస్తున్న హజ్రత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా ఉత్సవాలు అంగరంగ వైభవంగా రెండు రోజులపాటు జరిగాయి. దో నెంబర్ బస్తి హజ్రత్ ఖాసిం దర్గా నుండి గురువారం ఉదయం ఎనిమిది గంటలకు బయలుదేరిన నిశానీల ఊరేగింపును దారి పొడవునా భక్తులు కన్నులారా దర్శించుకున్నారు. పాత బస్టాండ్, జగదాంబ సెంటర్, మిగతా 8లో

## ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ఏర్పాట్లను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)



ప్రమాణాలతో ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల వసతి గృహాల్లో ఫర్నిచర్ అమరిక, నీటి సదుపాయాలు, శౌచాలయాల మరమ్మతులు, వసతి ప్రాంతాల పరిశుభ్రత వంటి అంశాలను కూడా ఆయన సమీక్షించారు. క్యాంపస్ ఆవరణ మొత్తం పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు నాటడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కళాశాల ప్రిన్సిపల్ డా. జగన్మోహన్ రాజును కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూ నివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, అన్ని ఏర్పాట్లు అత్యున్నత నాణ్యతతో పూర్తవ్వాలని సూచించారు. విద్యా రంగంలో జిల్లాకు ఇది ఒక ప్రధాన మైలురాయి అవుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అన్ని శాఖల సమిష్టి బాధ్యత అని స్పష్టం చేశారు. అధికారులు అత్యంత వేగంగా, శ్రద్ధతో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలతో..చెలగాటం..

(మొదటిపేజీ తరువాయి)

**-ప్లాస్టిక్ వ్యర్థాల పొగతో జనం ఉక్కిరి బిక్కిరి**

లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన డంపు యార్డులో చెత్తను వేయకుండా...ప్రధాన రహదారిని డంపింగ్ యార్డుగా మార్చేశారు.డంపింగ్ యార్డు నిర్మించి ఏళ్ళు గడిచినా ఇంతవరకు సరైన రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసుకోవడంలో మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం ఇట్టే అర్థమవుతుంది. ప్రతీ ఏటా వర్షాకాలంలోనే డంపుయార్డుకు వెళ్లేందుకు రోడ్డు సరిగా లేదని గుర్తుకు రావడం అధికారుల తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.గురువారం ప్లాస్టిక్ చెత్తను పూర్తిగా కాల్చివేయడంతో పొగ మణుగూరు పట్టణానికి వ్యాపించింది.దట్టమైన వ్యర్థాల పొగలో అధికారులు ఒకసారి నడిచి చూస్తే ఇట్టే అర్థమౌతుంది.ఎంత దారుణమైన పొగను పీల్చుతున్నామో.మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారింది.




## అంగరంగ వైభవంగా హజరత్ నాగుల్ మీరా
# మౌలా చాన్ దుల్హా షరీఫ్ ఉత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆమ్ బజార్, కొత్త బస్టాండ్, సత్యనారాయణ పురం ల మీదుగా అడవి ప్రాంతంలోని నాగుల్ మీరా దర్గాకు రాత్రి ఎనిమిది గంటలకు చేరుకున్నారు. ఈ ప్రదర్శనలో కోయడప్పు డ్యాన్సులు, కేరళ నుండి వచ్చిన డప్పు వాయిద్య కళాకారులు చూపరుల మనసులను ఆకట్టుకున్నాయి. నిమిషానికి బగ్గీలు తమ ఇళ్ళ ముందుకు రావడంతో భక్తులు తమ కష్టాలను తీర్చాలని వేడుకున్నారు. నిషానీలను దర్శించుకున్న భక్తులకు దర్గా మాలిక్ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. కేరళ, హైదరాబాదు నుండి వచ్చిన వాయిద్య కళాకారులను ప్రోత్సహించేదుకు గాను భక్తులు వారికి నగదును అందజేశారు. ప్రదర్శన లో పాల్గొన్న వేలాది మందికి దారి పొడవున వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ మంచినీటిని అందజేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన గుర్రాల విన్యాసం ఈ ప్రదర్శనలో చూపరులను ఆకట్టుకున్నాయి. పాత బస్టాండ్, జగదాంబ సెంటర్, బుగ్గ వాగు, కొత్త బస్టాండ్, గోవింద్ సెంటర్లలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఇల్లందు డి.ఎస్.పి చంద్రభాను, సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో ఎస్సైలు సూర్య, హసీనా, నాగుల్ మీరా, వెంకటేశ్వర్లు, ఇతర పోలీసు సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

సత్యనారాయణపురం సమీపంలోని హజ్రత్ నాగుల్ మీర మౌలా చాన్ దుల్హ దర్గా ఉత్సవాలను తిలకించడానికి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, నల్గొండ తదితర జిల్లాల నుండి వేలాదిగా భక్తులు హాజరయ్యారు. రెండు రోజులపాటు జరిగిన ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు దర్గా ప్రాంగణంలో భోజన వసతి ఏర్పాటు చేశారు. మొదటి రోజున పట్టణంలోని రెండవ నెంబర్ బస్తి హజ్రత్ ఖాసిం దర్గా లో చాదర్ సమర్పణ అనంతరం సందల్ ను ఊరేగిస్తూ పట్టణ పురవీధుల గుండా సత్యనారాయణపురం సమీపంలోని హజరత్ నాగుల్ మీరా మౌలాచాన్ దర్గాకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇల్లందు పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు దిండిగల్ రాజేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవ్ హాజరయ్యారు. ఆరోజున దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ సందల్ కార్యక్రమంలో హాజరైన భక్తులందరికీ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా రెండో రోజు కార్యక్రమం కూడా హజరత్ ఖాసీం దర్గా వద్ద నుండి వివిధ అలంకరణలతో కూడిన గుర్రపు బగీలు పాల్గొన్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వాయిద్య కళాకారులు, కొమ్ము డప్పు డాన్సుల బృందాలు పట్టణ ప్రజల కు కను విందు చేశాయి. గురువారం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఈ ప్రదర్శన కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, హరిహర క్షేత్రం చైర్మన్ గందె సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు
# విజయవంతంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులకు నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ దేవస్థానం, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలని అన్నారు. తెప్పోత్సవము, ఉత్తర ద్వారా దర్శనం బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా నామమాత్రపు ధరలతో సౌకర్యాలు కల్పించే విధంగా లాడ్జి, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్‌కు సూచించారు.ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ, తూనికలు కొలత శాఖల అధికారులను ఆదేశించారు.దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.భద్రాచలం కరకట్ట,తెప్పోత్సవం వైకుంఠ ద్వార దర్శనం దగ్గర టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం భక్తుల కోసం ఏర్పాటుచేసిన టాయిలెట్లు సరిపడా ఉండేలా చూసుకోవాలని, అవసరమైతే ఐటిసి వారి సహకారంతో టెంపరరీ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఏకాదశి కార్యక్రమాలతో పాటు భక్తులు దర్శనీయ స్థలాలకు వెళ్లే విధంగా అలాగే ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు బుజ్జి గొప్ప, బెండలపాడు, రథం గుట్ట, పగిడేరు ప్రాంతాలను దర్శించే విధంగా ఏర్పాటు చేయాలని, గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా ఎస్ హెచ్ జి మహిళలు మరియు ఆదివాసి గిరిజన మహిళలతో గోదావరి కరకట్టలపై స్టాల్స్ ఏర్పాటు చేసి సాంప్రదాయకమైన గిరిజన వంటకాలు ప్రదర్శించేలా చూడాలన్నారు. ఎక్సైజ్ శాఖ తరపున తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనం అయిపోయే వరకు భద్రాచలం తో మొదలుకొని ఏకపాక వరకు బార్ షాపులన్నీ బంద్ చేయాలని, ఐటీసీ వారి సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయం చేసుకొని గోదావరి బ్రిడ్జి పై సీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఈ సంవత్సరం భక్తులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా చూసి జూట్ బ్యాగులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది భద్రాచలం పట్టణంలో డస్ట్ బిన్ లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సంవత్సరం గోదావరిలో బోటింగ్ పాయింట్ లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచి గజఈతగాళ్లను సిద్ధం చేసి పర్యాటకులు నామమాత్రం రుసుముతో గోదావరిలో విహరించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులకు సరిపడా ప్రసాదం కౌంటర్లు లడ్డు కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, యాత్రికులు చిన్న పిల్లలు తప్పిపోయిన సమాచారం అందించడానికి ప్రధానమైన కూడళ్లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలోజిల్లా ఐటీడీఏ పీవోబి.రాహుల్, సబ్ కలెక్టర్ మృణాలి శ్రేష్ట,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, దేవస్థానం ఈఓ దామోదర్ రావు,కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్పీ పాల్వంచ సతీష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శివాలయ హుండీ లెక్కింపు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)

మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ డివి జనల్ పర్యవేక్షకులు బేల్ సింగ్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది.ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుండి నవంబర్ 20వ తేదీ వరకు హుండీ ఆదాయం 3 లక్షల 33 వేల రూపాయలు వచ్చిందని తెలిపారు . హుండీ లెక్కింపులో ఆలయ పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు , పాలక మండలి సభ్యులు కేసరి కృష్ణ , బోయినపల్లి వెంకటేశ్వరరావు ,భక్తులు దోసపాటి రాంబాబు, చిట్లూరి రామచంద్రరావు, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో వస్తువులు దగ్ధం

- కాలిన సామాన్లను పరిశీ లించిన ఎమ్మార్వో , అధికారులు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)

మండలపరిధిలోని రంగాపురం గ్రామంలో బానోత్ రవీందర్ ఇంట్లో విద్యుత్ ఘాతంతో గురువారం ఉదయం 11 గంటలకి ఇంట్లో ఎవరూ లేని సమయంలో విలువైన సామాగ్రి దగ్ధమయ్యాయి. టీవీ, ఫ్రిడ్జ్, డబల్ కాట్ మంచం, మూడు క్వింటాల బియ్యం, రూ 30వేలు, ఇతర సామాగ్రి దగ్ధమ య్యాయి. పాల్వంచ తహసిల్దార్ దారా ప్రసాద్, ఆర్. ఐ నలిన్ పరిశీ లించారు. బాధిత నిరుపేద కుటుం బానికి న్యాయం చేస్తామన్నారు.

# సెక్రటరీలు విధులను బాధ్యతగా నిర్వహించాలి

- నూరుశాతం ఇంటి పన్నుల వసూలు చేయాలి
- ఎంపీడీవో సంకీర్త్



మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)

గ్రామాల్లో తమ పరిధిలో ఉన్న సమస్యలపై సెక్రటరీలు దృష్టి సారించాలని ఎంపీడీవో సంకీర్త్ సూచించారు. మండల ప్రజా పరి షత్ కార్యాలయంలో సెక్రటరీలు, ఉపాధి హామీ కార్యాలయం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. శానిటేషన్, గ్రా మాల్లో తడి చెత్త, పొడి చెత్త సేకరణ క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. అలాగే ఇంటి పన్ను ల వసూలు వంద శాతం పూర్తి చేయాలన్నారు. వివరాలను రిజి స్టర్ లో క్రమం తప్పకుండా నమో దు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిఓ వెంకటేశ్వ రరావు, గ్రామ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినవిద్యార్థులు

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)

మండలపరిధిలోని కోయగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు గిరిజన సంక్షేమ శాఖ ,భద్రాద్రి కొత్తగూడెం ఐటిడిఏ భద్రాచలం జిల్లా స్థాయి క్రీడల పాఠశాల, కిన్నెరసాని ఆవరణలో జరిగిన క్రీడలలో విద్యార్థులు గోల్డ్ మెడల్ బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.నాగేశ్వరరావు గురువారం తెలిపారు. కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బి. జగదీష్ ,సీనియర్ అండర్ 17 . గోల్డ్ మెడల్ ద్వితీయ బహుమతి, పదవ తరగతి చదువుతున్న.సాయికిరణ్,టెన్నికెట్ అండర్ 17 . గోల్డ్ మెడల్ ద్వి తీయ బహుమతి, 8వ తరగతి చదువుతున్న బి. జస్వంత్, బి. శేషులు. అండర్ 14 , గోల్డ్ మెడల్ టెన్నికెట్ మొదటి బహుమతి సాధిం చినట్లు తెలిపారు. క్రీడల్లో సాధించిన విద్యార్థులకు, పిడి. బి.మోతిలాల్ ను ప్రధానోపాధ్యాలు డి. నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్ర




మంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రాజు,హాము, రమాదేవి, కిషోర్ సింగ్ , సైదులు, జానకి, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, మంగమ్మ, రాంబాబు, భద్రు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై నిరంతర పోరాటాలు జరిపిన ఘనత సిపిఐ పార్టీది



- సిపిఐ వందేళ్ల ముగింపు ప్రచార జాతాను విజయవంతం చేద్దాం
- సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)

సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సావాలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వ హిస్తున్న సిపిఐ ప్రచారజాతాకు జూలూరుపాడు సిపిఐ మండల నాయకులు ఘన స్వాగతం పలకాలని సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు కొరారు. ఖమ్మం పట్టణంలో డిసెంబర్ 26న నిర్వహించనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో పార్టీ నాయకులు, కార్యక ర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు.సీపీఐ వంద వసంతాల ముగింపు ఉత్సవాలను సీపీఐ శాసనమం డలి సభ్యులు నెల్లికంటి సత్యం,సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ నాయకత్వాన నవంబర్ 15 నుండి 21 వరకు గద్వాల నుండి ప్రారంభమై కొత్తగూడెం వరకు నిర్వహించే ప్రచార జాతలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.దేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలను సమీకరించి అనేక పోరాటాలు, త్యాగాలు చేసింది సీపీఐ పార్టీ మాత్రమే నని పేర్కొన్నారు. కార్మిక,విద్యార్థి, రైతు,మహిళా,వ్యవసాయ,యువజన అనేక ప్రజా సంఘాల నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటలను సిపిఐ నిర్వహించిందన్నారు. దేశ సమైక్యత,ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు సిపిఐ ఎంతోమంది అమరవీరులు రక్తార్ప ణంతో ప్రజల కోసం పోరాటలు నిర్వహించారని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాలలో భూస్వాముల దొరల ఆగడాల నుంచి ప్రజల విముక్తి కల్పించి భూమిలేని పేదలకు పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత సిపిఐ పార్టీదని తెలిపారు. డిసెంబర్ 26న సిపిఐ వంద సంవత్స రాల ముగింపు ఉత్సవాలు లక్షలాది మందితో బహిరంగ సభ జరపబడు తుందని,దేశం స్వతంత్రం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిర్వ హించిన పోరాటాలను త్యాగాలను నేటి యువతకు గుర్తు చేస్తూ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ప్రచారజాత చేరుకుంటుందని,జూ లూరుపాడు మండల కేంద్రంలో నిర్వహించే జాతా ను జయప్రదం చేయాలని గుండెపిన్ని వెంకటేశ్వర్లు కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా,సీపీఐ నాయకులు యల్లంకి మధు,సిరిపురపు వెంకటేశ్వర్లు,వల్ల మల్ల సామేలు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాస రోశయ్య, దేవినేని రాము, చలగొండ్ల సతీష్, యలమద్ది సాయి కృష్ణ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనే మన లక్ష్యం

- బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు
- శ్రీ చైతన్య..అరుణోదయ హైస్కూళ్లలో అవగాహన

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)

బాల్య వివాహాల నిర్మూలనే మనందరి బాధ్యత అని..బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎయిడ్ సంస్థ ప్రతినిధి నాగుల జ్యోతి స్పష్టం చేసారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చే లక్ష్యంతో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గురువారం మణుగూరులోని శ్రీ చైతన్య హైస్కూలు,అరుణోదయ హైస్కూలులో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య హైస్కూలు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జనార్ధన్,అరుణోదయ హైస్కూలు ప్రిన్సిపాల్ మాదాసు అరవింద్, నాగుల జ్యోతి మాట్లాడారు. బాల్యవివాహాలు లేని తెలంగాణ నిర్మాణం లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందంజలో నిలవాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లల సర్వతో ముఖాభివృద్ధికి బాల్యవి వాహాలు పెద్ద అడ్డంకి అవుతున్నాయని పేర్కొన్నారు.బాల్యవివాహాలు నిర్వహించే వారు, నిర్వహించేవారిని ప్రోత్సహించే వారు కూడా చట్టప రంగా శిక్షార్హులని హెచ్చరించారు. పిల్లల భద్రతకు సంబంధించిన ఏ సమస్య గానీ అత్యవసర పరిస్థితి గానీ గమనించిన వెంటనే 24 గంటలు




పనిచేసే చైల్డ్ లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే జిల్లాలోని స్వయం సహాయక బృందాలు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాలు ఈ ప్రచారోద్యమంలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. మహిళలు ముందుకు వస్తే సమాజంలో ఏ మార్పైనా సాధ్యం అని నాగుల జ్యోతి అన్నారు.బాల్యవివాహాల నిర్మూల నపై జరిగిన ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమం స్థానిక ప్రజల్లో మంచి స్పందనను కలిగించిందన్నారు.కార్యక్రమంలో జి. భాస్కర్ రెడ్డి, విద్యా సాగర్, సుజిత్, రామన్ శాంతి, ఉమ, డి.మౌనిక పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# రాష్ట్రస్థాయి "రైఫిల్ షూటింగ్ లో" భద్రాద్రి జిల్లాకు 5 "పతాకాలు"

-అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని స్థానిక ఎస్సార్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో 69వ రాష్ట్రస్థాయి స్కూల్ అండ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల పాటు రైఫిల్ షూటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో అండర్ 14,17 విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 5 పతాకాలు లభించాయి. క్రీడాకారులు, కోచ్ మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను గురువారం కలిశారు. సంవత్సరంలోపే రైఫిల్ షూటింగ్ రేంజ్ ఏర్పాటు చేసి అతి తక్కువ టైంలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చి, జిల్లాకు పథకాలు సాధించిన క్రీడాకారులను మరియు కోచ్ అబ్దుల్ నబిని భద్రాద్రిజిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 5 నుండి మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలో క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారిని బి. నాగలక్ష్మి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ నరేష్, కోచ్ అబ్దుల్ నబీ, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం దేశ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)

మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్లో గురువారం జూలూరుపాడు మండల వామపక్ష నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్,సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బానోతు ధర్మ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజి రమేష్ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసే విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులును రైతులకు పంచా లని, పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం సి2 ప్లస్ 50 కొనుగోలుకు గ్యారెంటీ చట్టం చేస్తూ వెంటనే అన్ని రాష్ట్రాల్లోని, మండలాల్లో కొనుగోలు కేంద్రాలను తెరవాలని డిమాండ్ చేసారు.పత్తి పంట సేకరణపై తేమ పరిమితిని 12 శాతం నుండి 22 శాతానికి పెంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం దేశ రైతాంగానికి ఇచ్చిన రాతపూర్వక హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జూలూరుపాడు వామపక్ష మండల కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వ ర్యం లో నవంబర్ 26న మండల కేంద్రంలో కార్మిక కర్షక ప్రదర్శన జరుగుతుందని పేర్కొన్నారు.ఈ ప్రదర్శనలో కార్మికులు కర్షకులు వామపక్ష అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చే యాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి నాయ కులు ఎస్కే నాగుల్ మీరా, ఏఐటీయూసీ జిల్లా నాయ కులు ఎస్కే చాంద్ పాషా, సిఐటి యు మండల కార్యదర్శి బోడా అబిమిత్ర, టియు సిఐ జిల్లా నాయ కులు ఏదులాపురం గోపాలరావు, టియుసిఐ మండల నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

# జనగణనకు సహకరించండి

- 34 ప్రశ్నలతో మండలంలో ఏడు గ్రామాలలో సర్వే
- డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్ భారతి హోలికేరి

మణుగూరు ఆర్ సి /పినపాక,సూర్య (మేజర్ న్యూస్)



జనగణన,ఇంటిగణన కార్యక్రమం పకడ్బందీగా ఏ తప్పులు లేకుండా నిర్వహించాలని తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్ భారతి హోలికేరి అన్నారు. గురువారం మధ్యాహ్నం పినపాక మండలం తోగ్గూడెం గ్రామంలో జరుగుతున్న జనగణన ప్రీ టెస్ట్ సర్వేను డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు తో కలిసి పరిశీలించారు.నేరుగా ఇంటింటికి తిరుగుతూ ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఆన్లైన్ వివరాల నమోదును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిన ఎన్యూరేటర్లు డిజిటల్ లేఅవుట్ యాప్ లో ఇండ్లకు జియోట్యాగింగ్ చేశారన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి హౌస్ లిస్టింగ్ యాప్ లో వివరాలు సేకరిస్తున్నారు. ఇంటి యజమాని పేరు, ఇంట్లో ఎంత మంది ఉంటున్నారు... రైస్ తింటారా, గోధుమలు, జొన్నలతో చేసిన రొట్టెలు తింటారా,ఉండేది పెంకుటిల్లా ,కాంక్రీట్ స్లాబా, ఇటుకలతో కట్టిన గోడలా, మట్టి గోడలా ,టాయిలెట్ ఉందా , ఉంటే దానికి పైకప్పు ఉందా ,డ్రైనేజీ సౌకర్యం ఉందా ,ఇంట్లో టీవీ ఉందా, ఉంటే డీటీహెచ్ కనెక్షన్ ఉందా, టూవీలర్, కారు ఉన్నాయా.. వంటి వివరాలు అడుగుతూ వెంట వెంటనే యాప్లో నమోదు చేస్తున్నారన్నారు. ఈ ప్రీ–టెస్ట్ లో పినపాక మండలంలోని జానంపేట, సింగిరెడ్డిపల్లి, ఏల్చిరెడ్డి పల్లి, గడ్డంపల్లి, పినపాక, బయ్యారం గ్రామాలు ఎంపికయ్యాయని తెలిపారు.ఈ సర్వే పూర్తిగా డిజిటల్ పద్ధతిలో యాప్ ద్వారా నిర్వహిస్తారని ఇందుకు ఎంపికైన 7 రెవెన్యూ గ్రామాలకు 57 బ్లాకులుగా విభజించి, 41 మంది ఎన్యూమరేటర్లు, ఏడుగురు సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఈ సర్వేను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రిన్సిపాల్ సెన్సస్ ఆఫీసర్ గా,చార్జ్ ఆఫీసర్ గా తహశీల్దార్ గోపాలకృష్ణ పర్యవేక్షిస్తారని తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. 2027లో నిర్వహించే పూర్తిస్థాయి సర్వేకు ఇది ప్రీ మోడల్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలోజాయింట్ డైరెక్టర్ సెన్సస్ ఆపరేషన్ ఆర్ శేఖర్, డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు, సెన్సస్ ఆఫీసర్లు సతీష్, హిమవర్ష, హరిత, వినయ్, తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# "మండే"ను సన్మానించిన సహాయ సహకార సంఘ యూనియన్



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)

హైదరాబాద్ లోని సహకార సంఘ యూనియన్ కార్యాలయంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావును సహకార సంఘ యూనియన్ గురువారం ఘనంగా సన్మానించారు. హైదరాబాదులోని సహకార సంఘ యూనియన్ కార్యాలయంలో అఖిలభారత 72వ వారోత్సవాల సందర్భంగా కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు అధ్యక్షులుగా 1992 నుంచి కేశపురం సంఘ చైర్మన్ గా, 2005 సంవత్సరం నుండి నేటి వరకు కొత్తగూడెం సంఘ చైర్మన్ గా మొత్తం 23 సంవత్సరాలలో 4 పర్యాయాలు కొత్తగూడెం సహకార సంఘం సేవలు అందించినందుకుగాను మండే వీర హనుమంతరావు చైర్మన్ గా వారి అధ్యక్షతన కొత్తగూడెం సహకార సంఘం సుమారు రెండు కోట్ల రూపాయల లాభాలతో నడుస్తుంది, అలాగే కొత్తగూడెం సహకార సంఘం సుజాతనగర్ లో 300 మెట్రిక్ టన్నులసామర్థ్యం గల గోదాము నిర్మించుకోవడం, సంఘం నకు రామవరం నందు సుమారు 20 కుంటల స్థలం కూడా ఏర్పాటు చేసుకోవడం, అలాగే కొత్తగూడెం సహకార సంఘం ద్వారా సుమారు రెండు కోట్ల రూపాయల ఎరువులు ప్రతి సంవత్సరం రైతులకు ఎంఆర్ పి ధరలకు సరఫరా చేస్తూ, అలాగే కొత్తగూడెం సహకార సంఘం ప్రతి సంవత్సరం సబ్సిడీపై విత్తనాలు అందిస్తు, కొత్తగూడెం సహకార సంఘం ద్వారా ప్రతి సంవత్సరం రైతులు పండించిన మొక్కజొన్న,కందులు, వరి మొదలగు పంటలను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ వారికి ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ మద్దతులను అందించడం జరుగుతుంది. ఈ కొత్తగూడెం సహకార సంఘం ద్వారా ఇటువంటి ఘనతను సాధించిన సహకార సంఘం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు సేవలను గుర్తిస్తూ సహకార సంఘం యూనియన్ వారు ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ అన్నపూర్ణ,ముఖ్య అతిథులుగా నల్గొండ డిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎఫ్ సిఏబి వైస్ చైర్మన్, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కోడూరు రవీందర్ రావు,రాష్ట్రంలోని సంఘాల చైర్మన్లు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ నగర్‌లో పంచాయతీ కార్యాలయం

-నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)



ముత్యాలమ్మ నగర్ లో రూ20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్పష్టం చేశారు. నూతన గ్రామపంచాయతీ భవనాలు గ్రామ పరిపాలన మరింత సులభతరం చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్,ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపిఒ వెంకటేశ్వర్లు, డి ఈ వాస్య నాయక్,ఏఈ వంశీ , విద్యుత్తు శాఖ ఏ ఈ ఉమా రావు ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివసైదులు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య,ఐఎన్ టియూసి మణుగూరు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు ,శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా , 14 టైర్ టిప్పర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సు కై సహకార సంఘాల
# బలోపేతానికి సహకరించాలి



- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా కొత్వాలకు సన్మానం

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**
రైతుల శ్రేయస్సుకై సహకార సంఘాల బలోపేతానికి సహకరించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. 72వ అఖిలభారత సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్ గన్ ఫౌండరీ లోని సహకార విద్య శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గత మూడు పర్యాయాలుగా సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికై రైతాంగానికి విశేష సేవలు అందించిన వారిని సన్మానించారు. కొత్వాల రెండు సార్లు ఉత్తమ సొసైటీ అధ్యక్షునిగా పాల్వంచ సొసైటీని రాష్ట్రంలోనే ద్వితీయ ఉత్తమ సొసైటీ అవార్డులు పొందేలా కృషి చేశారు. డిసిసిబి డైరెక్టర్ గా డిసిఎంఎస్ చైర్మన్ గా రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ గా గత 21 సం// గా పాల్వంచ సొసైటీ అధ్యక్షునిగా రైతాంగానికి సేవలందిస్తున్న కొత్వాల శ్రీనివాసరావును గురువారం హైదరాబాదులో వారిని శాలువా,మెమెంటో,ప్రశంసా పత్రంతో సన్మానించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ గన్ఫౌండరీ లో జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ సహకార రంగంతోనే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సహకార విద్యా శిక్షణ సంస్థ తెలంగాణ సహకార యూని యన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నపూర్ణ,నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి,నాప్కాబ్ వైస్ చైర్మన్,కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావు, కేసిటిసి పొనగంటి రాజయ్య తదితరులు సీనియర్ సొసైటీ అధ్యక్షులను శాలువా మెమెంటోలతో సత్కరించారు.



## గ్రంథాలయ వారోత్సవాల
# ముగింపు కార్యక్రమం

- పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్)**
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ,విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రంథాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దుతున్నారని, క్రమశిక్షణగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని , అలాగే సమాజంలో ఆదర్శంగా నిలవలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, లైబ్రేరియన్స్ కరుణ కుమారి,నవీన్,మృదుల తదితరులు పాల్గొన్నారు.





# ఏరియాలో కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్

- నిర్వహణ పనులను సమీక్షించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**
ఈ వార్షిక సంవత్సరం 2025-26 లో కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుటకు నిర్ణయించడమైనది. అందులో భాగంగా గురువారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా లోని రుద్రంపూర్ కాలనీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొరకు ప్లే గ్రౌండ్ ను, క్రీడాకారుల కొరకు ఏర్పాటు చేసిన వసతి గృహాలను సంబంధిత అధికారులు డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం(ఈ,ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, డివై ఎస్ఈ (సివిల్) కే. రాజా రామ రావు, ఇతర అధికారులతో కలసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా జీఎంమాట్లాడుతూ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు ప్లే గ్రౌండ్ లెవలింగ్, కబడ్డీ కోర్ట్స్, స్టేజ్ ప్రిపరేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులలో ఏమాత్రం నిర్లక్ష్యము, జాప్యం లేకుండా ప్రత్యేక చొరవతో, వివిధ కమిటీలుగా ఏర్పడి కంపెనీ లెవెల్ లో నిర్వహిస్తున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అలాగే కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ నిర్వహణకు అవసరమైన వసతులను (గ్రౌండ్ ప్రిపరేషన్ వర్క్స్, క్రీడలను ఆడుటకు వస్తున్న క్రీడాకారులకు వసతి గృహము, భోజన వసతి, కబడ్డీ కోర్ట్ ప్రిపరేషన్, సాయంత్రం సమయాలలో కూడా నిర్వహించుటకు ఫ్లడ్ లైట్ సదుపాయాము మరియు ఇతర కబడ్డీ నిర్వహణకు కావలసిన పనులను గూర్చి సంబంధిత అధికారులచే గ్రౌండ్ నందు పర్యటించి ఎటువంటి లోటు పాటులు జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం(ఈ,ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, డివై ఎస్ఈ (సివిల్) కే. రాజా రామ రావు, డివై ఎస్ఈ (ఈ,ఎం) టి. అనిల్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బి. భీముడు, స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ ఆర్గనైజర్స్ సిహెచ్ సాగర్, మహేష్ ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారుల వేధింపులు ఆపాలి

- గిరిజనులకు జీవించే హక్కును కల్పించాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు
- తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసీల నిరసన



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
పోడు సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని, ఎస్ టి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని, వలస ఆదివాసి గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని గురువారం మణుగూరు మండలంలో వలస ఆదివాసి గిరిజనలు భారీ ర్యాలీ నిర్వహించారు. పాలు తాగే చంటి బిడ్డలతో సైతం తల్లులు ర్యాలీలో పాల్గొన్నారు.డోలు వాయిద్యాలతో, కొమ్ము నృత్యాలతో, గజ్జల ఆట,పాటలతో గిరిజన సాంప్రదాయాలు ప్రదర్శిస్తూ ర్యాలీగా వచ్చి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. గిరిజనులు తమ సంస్కృతి సాంప్రదాయాలతో నృత్యాలు చేస్తూ నిరసన తెలియజేసి స్తంభింపజేశారు. తహశీల్దార్ అద్దంకి నరేష్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి గిరిజనుల ఓట్లతో గెలుస్తున్నారు తప్ప మౌలిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు .సిపిఎం ఆధ్వర్యంలో అనేక పోరాటం నిర్వహించి రేషన్ , ఆధార్ కార్డులు ఓటు హక్కును సాధించి పెట్టిందన్నారు. దుర్భర జీవితం గడుపుతున్న వలస ఆదివాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.మణుగూరు మండలంలో రేగుల గండి,ఎనిక సర్వయ్య గుంపు, బుడుగుల ఇప్పల గుంపు, ఎస్టి కాలనీ, పెద్దపెల్లి గ్రామాలలో పోడు సాగు చేసుకుంటున్నా వలస ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు.వరి పంటపై గడ్డి మందు స్ప్రే చేయడం వలన నోటికాడి కూడు లాక్కోవడం, జీవించే హక్కును ప్రభుత్వాలు లేకుండా చేయడమేనన్నారు. బుడుగుల గ్రామంలో ఫారెస్ట్ అధికారులు పత్తి పంటను పీకేసారని తెలిపారు. వలస ఆదివాసులు భారతీయ పౌరులు కాదా అని ప్రశ్నించారు. కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా చదువుకు దూరం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలలో అంతర్గత రహదారులు విద్యుత్ సౌకర్యాలు లేక ప్రజల అవస్థలు పడుతున్నారన్నారు వలస ఆదివాసి గ్రామాలలో అంగన్వాడి పాఠశాలలు కూడా లేవన్నారు.వారు జీవించే గ్రామాల నుండి సరైన రహదారులు లేక అపత్కాలంలో ఆసుపత్రికి చేరాలంటే నరక యాతన అనుభవిస్తున్నారని తెలిపారు. అనంతరం గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మడివి రమేష్ మాట్లాడుతూ నిజమైన ఆదివాసులమని మాకు జీవించే హక్కు లేకుండా ఈ ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. తమ ఓట్లతో గద్దెనెక్కుతున్నారు తప్ప మాకు ఎలాంటి సదుపాయాలు కల్పించడం లేదన్నారు. సాగు చేసుకుంటున్న భూములపై హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిట్టల నాగమణి ,బొల్లం రాజు ,సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు, గిరిజన సంఘం నాయకులు పాయ నరసింహారావు, కొండ్రు గౌరీ, గుండి భీమయ్య, కుంజా రాజు, కారం భీమయ్య, గుంజ రాజా, బందారు సారిక, సంతోష్, నందయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల్లో ఆధ్యాత్మిక సేవలు ఎంతో అవసరం

- ఎస్సిజె సభ గురువులు ఆగస్తీనుస్,గుంటోరో మైఖేల్ ఆగస్టన్

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు ఆధ్యాత్మిక సేవలు ఎంతో అవసరమని, పూజలతో పాటు ఆధ్యాత్మిక ఆర్థిక సహాయం కుటుంబ పోషణకు, మందిరాలకు ఎంతో దోహదపడుతుందని రూమ్ నగరం ఎస్సిజె సభ ప్రతినిదులు ఆగస్టనుస్ గుంటోరో, జనరల్ కౌన్సిలర్ సుపీరియర్ మైఖేల్ ఆగస్టిన్ తో పాటుగా రెవరెండ్ గురువులు మోసెస్, మహేష్,థామస్ లు అన్నారు. తొలుత గురువారం ఆళ్లపల్లి లోని పునీత పేతురు, పౌలు దేవాలయం, గుండాలలోని చర్చిలను, స్థానిక శాంతి విద్య నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తిరు హృదయ సభ గురువు రెవరెండ్ ఫాదర్ సిద్దెల జేసు ప్రసాద్, డీ10 బ్రదర్ అరుణ్ అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలను భక్తులను విశ్వాసులను అడిగి తెలుసుకున్నారు.వారిసేవను ప్రత్యేకంగా అభినందించారు. ఆళ్లపల్లి, గుండాల మండలాల్లో చర్చిలను సందర్శించి మరమ్మతులకు గురైన వాటిని పరిశీలించి వాటిని మరమ్మత్తులు చేసేలా ఆదేశాలు జారీ చేశారు. గుండాల మండల పరిధిలోని ముత్తాపురం గ్రామాల్లోని క్రైస్తవ భక్తులకు పలు ఆధ్యాత్మిక బోధనలు అందించారు. అనంతరం గురువులను స్థానిక ఉపదేషులు, సంఘమంతా కలిసి పట్టు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సుపీరియర్ సిస్టర్ ప్రశాంత ప్రిన్సిపాల్ మహిత, దామరిస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, స్థానిక ఉపదేశి బొమ్మెర నాగేశ్వరరావు, సంఘ నాయకులు బొమ్మెర సత్యం, మహిళా నాయకులు యూత్ మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్లు అభ్యంతరాలు ఉంటే తెలపండి : ఎండిఓ సంకీర్త్

**మణుగూరు ఆర్ సి/ పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**

పినపాక మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఓటర్లకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఓటర్లు ఓటరు జాబితాలో పేరు లేకపోవడం వయస్సు, చిరునామా వంటి వివరాలు తప్పుగా ఉండటం, తప్పుగా చేర్చడం లేదా తొలగించడం మరే ఇతర అభ్యంతరాలను లేదా సవరణలను ఈ నెల 23వ తేదీ లోపు సమర్పించాలని ఎండిఓ సంకీర్త్ కోరారు.అభ్యంతరాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని కోరారు.



# కోల్ ఇండియా స్థాయి బాడీబిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన పవన్, రామకృష్ణ

- ఐ.ఎన్.టీ.యు.సి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)**

నాగపూర్లో జరిగిన కోల్ ఇండియా స్థాయి బాడీబిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పోటీలలో గోల్డ్ మెడల్ ను కొత్తగూడెం ఏరియా క్రీడాకారులు పి.పవన్ కుమార్, ఎం.రామకృష్ణలు సాధిం చారు.ఈ సందర్భంగా గురువారం జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ.ఎన్.టీ.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ విచ్చేశారు. కో ఆర్డినేటర్ భీముడు ఆధ్వర్యంలో సి.ఐ.ఎల్ లో స్వర్ణ పతకం సాధించిన వారికి సన్మానించారు. కేజీమ్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కోల్ ఇండియాలో గోల్డ్ మెడల్ సాధించి కంపెనీకి మంచి పేరును తీసుకొచ్చేందుకు పవన్, రామకృష్ణకి అభినందనలు తెలియజేశారు. పవన్, రామకృష్ణ ఐ.ఎన్.టీ.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ని, మేనేజ్మెంట్ వారితో మాట్లాడి తమకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భీముడు, నాయకులు పోషం శ్రీనివాస్, సాగర్, గోపి కుమార్, జయరాజు, చిలక రాజయ్య, గౌస్, భరత్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, నాగ మోహన్, దాసి రవీంద్ర, యాకుబ్, దేగల నాగేశ్వరరావు, జనార్దన్, కీర్తి కుమార్, జయరాజు, సాంబశివ రావు, రాజేశ్వరరావు, కీధరపు సత్య నారాయణ, అశోక్, వెంకటేశ్వర్లు, అనుకరాజు, అంకుస్, కిషోర్, కిరణ్, వెంకట్రావు, సురేష్ పాల్గొన్నారు.





# ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలు

- చిన్నారులు శ్రద్ధగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలి
- డి.ఎస్.పి రెహమాన్

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధాన ఉత్సవం గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా డీఎస్పీ రెహమాన్ అబ్దుల్లా, టిపిసిసి కార్యదర్శి నాగ సీతారాములు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు తోట దేవిప్రసన్న, గ్రంథాలయ కార్యదర్శి కే.కరుణకుమారి హాజరైయ్యారు. గత వారం రోజులు జరిగిన వివిధ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు పాల్గొని బహుమతులు పొందారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి రెహ్మాన్ మాట్లాడుతూ మీరు శ్రద్ధగా చదివి మంచి పేరుతో తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ పోటీలలో పాల్గొని మీలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి మాత్రమే గ్రంథాలయాలలో పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఆశీర్వాదాలు తెలియజేశారు. గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని వైఫై ఫోన్లో సెల్ ఫోన్లో చూడటం వలన సమయం వృధా అవుతుందని చిన్నతనం నుంచి పుస్తక పాఠనా అలవాటు చేసుకోవాలని, ఇలా అలవాటు చేసుకున్న వారు తప్పనిసరిగా ఒక ఉన్నత స్థానంలో ఉంటారని అందుకు కష్టపడాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులకు బహుమతిని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఎం.నవీన్ కుమార్ గ్రంథపాలకురాలు చేయమని మృదుల, మధుబాబు, వంశీకృష్ణ, వాణి, రుక్మిణి, గీత, గ్రంథాలయ సిబ్బంది, కాంగ్రెస్ యువజన నాయకుడు ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని కలిగి ఉండాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**

విద్యార్థులు మంచి భవిష్యత్తు కొరకు నిర్దిష్ట లక్ష్యాన్ని కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు.గురువారం బాలల దినోత్సవ వారోత్సవాల ముగింపు వేడుకలను జిల్లా సంక్షేమాధికారిణి స్వర్ణలత లెనినా ఆధ్వర్యంలో ఐడిఓసి మీటింగ్ హాల్ లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ లక్ష్యసాధనలో ఎదుర్కొనే పరిస్థితుల వలన వారు మానసికం గా దృఢం గా ఉంటారని తెలిపారు. క్రీడల పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని, ప్రతిరోజు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొనాలని తెలిపారు. బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. చిల్డ్రన్ హోమ్ మణుగూరు బాలికలకు స్వెటర్స్, దుప్పట్లు





వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగినది. సంతకాల బ్యానర్ పై తమ తొలి సంతకం చేశారు. మూడు విశ్వామిత్ర చౌహాన్ కి జ్ఞాపిక ను ప్రశంస పత్రం అందజేశారు .రైఫిల్ ఈవెంట్ లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు . గురుకుల పాఠశాల విద్యార్థినులు బాల్యం వివాహాల పై స్కిట్, సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీస్), జెడ్ పి సీఈఓ నాగ లక్ష్మి , జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా , ఇంచార్జ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రసాద్ , డాక్టర్ తేజస్వి , షీ టీం ఎస్ఐ రమాదేవి , అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ , జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి పరంధామ రెడ్డి , సిడిపిఓ లక్ష్మి ప్రసన్న పాల్వంచ ప్రాజెక్ట్, సిడిపిఓ పద్మశ్రీ కొత్తగూడెం ప్రాజెక్ట్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, సూపరింటెండెంట్ శిరీష మణుగూరు చిల్డ్రన్ హోమ్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరికుమారి , వినోద్ , శేషయ్య , సఖి స్టాప్, డి హెచ్ ఇ డబ్ల్యు, చైల్డ్ హెల్ప్ లైన్ స్టాఫ్ , మణుగూరు చిల్డ్రన్ హోమ్ పిల్లలు , పాల్వంచ గురుకుల పాఠశాల విద్యార్థినిలు, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బానోత్ బద్రు కుటుంబాన్ని గురువారం ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య పరామర్శించారు. ఎమ్మెల్యే వెంటా నాయకులు మూడు సంజయ్ నాయక్, మోకాళ్ళ పోషాలు, తదితరులు ఉన్నారు.



## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం

**- పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్)**
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్బంగా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ,విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రంథాలయాలను అధునాతనంగా తీర్చి దిద్దుతున్నారని, క్రమశిక్షణగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని , అలాగే సమాజంలో ఆదర్శంగా నిలవలన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, లైబ్రరీయన్స్ కరుణ కుమారి, నవీన్,మృదుల పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై విచారణ కక్షపూరితం

- కాంగ్రెస్ కెటిఆర్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది
- విచారణను ఖండించిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గిరిబాబు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)పై కాంగ్రెస్,బిజెపి పార్టీలు కలసి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాయని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణపై గవర్నర్ విచారణకు ఆదేశిస్తూ tఎలాంటి అవినీతి జరగని ఫార్ములా ఈ కార్ రేస్ లో విచారణకు ఏసీబీ కి అనుమతి ఇస్తూ గవర్నర్ ప్రకటించడంతో కాంగ్రెస్,బీజేపీ లు ఒక్కటై బిఆర్ఎస్ పార్టీపై కుట్రకు తెర తీసారని, జరుగుతున్న వ్యవహారాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని గిరిబాబు పేర్కొన్నారు.ప్రజా సమస్యపై బీఆర్ఎస్ చేస్తున్న కార్యక్రమాలను నిలువరించడానికి, కేటీఆర్ ని ఎదుర్కోవడానికి కాంగ్రెస్,బీజేపీ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేఖతను కప్పిపుచ్చుకునేందుకు, ఎన్నికలు సమిపిస్తున్నపుడు పార్టీ నాయకులపై కేసుల అంశాన్ని తెరపైకి తెచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు జరుతాయన్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు కక్ష్యపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ వ్యవహారిస్తుందని గిరిబాబు తెలిపారు.ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహించి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచి ప్రపంచ దృష్టిని తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా చేసిన కేటీఆర్ విచారణ పేరుతొ ఇబ్బంది పెట్టాలని చూడడం అత్యంత హేయమైన చర్యని గిరిబాబు పేర్కొన్నారు.అక్రమ కేసులతో కేటీఆర్ ను



బిఆర్ఎస్ పార్టీ నాయకులను కట్టడి చేయాలనుకోవడం జరగదని, బిజెపి,కాంగ్రెస్ పార్టీలు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు జరిగేవరకు ఆ రెండు పార్టీ వైఫల్యాలను బిఆర్ఎస్ ప్రజల్లో ఎండగడుతూనే ఉంటుందని, న్యాయస్థానాలపై బిఆర్ఎస్ పార్టీ కి పూర్తి నమ్మకం ఉందని,బిజెపి కాంగ్రెస్ చేసే కుట్రలను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటామని వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు స్పష్టం చేసారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్యాధికారి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఇంజక్షన్ గది, ఫార్మసీ స్టోర్, రక్త పరీక్షల గది, టీకాల నిల్వ గది, కాన్పుల గది, ఇన్ పేషెంట్ వార్డ్ ను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. క్షయ వ్యాధిగ్రస్తులను సకాలంలో గుర్తించటానికి క్షేత్రస్థాయిలోని సిబ్బంది సరైన చర్యలు తీసుకొని వ్యాధిగ్రస్తులను త్వరితగతిన గుర్తించడానికి పరీక్ష నిమిత్తం అనుమానితుల నుండి తెమడ నమూనాల సేకరణ సంఖ్యను మరింత పెంచాలని తద్వారా వ్యాధిగ్రస్తులను త్వరగా గుర్తించి సకాలంలో చికిత్సను అందించడం ద్వారా క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని ఆదేశించారు. టీ హబ్ ద్వారా చేసే రక్త పరీక్షల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రసవాల సంఖ్యను మరింత మెరుగుపరుచుకోవాలని, గర్భిణీ స్త్రీలను త్వరితగచ్చిన గుర్తించి వారికి కావాల్సిన అన్ని రకాల వైద్య సేవలను సకాలంలో అందించాలని, హై రిస్క్ గర్భిణి స్త్రీలను గుర్తించి సుఖ ప్రసవం అయ్యం తవరకు నిరంతర సేవలందించాలని, ఆరోగ్యశాఖ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ప్రజలకు నాణ్యమైన విద్య సేవలు అందించడంలో మరింత కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కందుల దినేష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి పార్వతి, నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవ, సూపర్వైజర్ పోరండ్ల శ్రీనివాస్, ఫార్మసీ ఆఫీసర్లు ధర్మపురి రవికుమార్, కిరణ్ కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల రక్షణకై రాజీలేని ఉద్యమాలు నిర్మించాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్.

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
కార్మిక హక్కులకోసం, వారి జీతాల పెంపుదలకోసం బలమైన ఐక్య పోరాటాలు ఉధృతం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ పేర్కొన్నారు.సిఐటియు పాల్వంచ పట్టణ మహాసభ సీఐటీయూ కార్యాలయంలో గురువారం నిర్వహించడం జరిగింది. పట్టణ మహాసభ ప్రారంభ సూచికంగా సిఐటియు జెండాను సీనియర్ నాయకులు కృష్ణమూర్తి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం రాజ్యలక్ష్మి, గుర్రం రాములు, గట్టయ్య అధ్యక్ష వర్గంగా మహాసభను నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రమేష్ మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కుల కోసం సంక్షేమం కోసం ఐక్య ఉద్యమాలు నిర్మించాలని వారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉదృతం చేయాలన్నారు .కార్మిక సంక్షేమాలు గాలికి వదిలేసి, జీతాలు పెంచకుండా, కనీస వేతనాలు అమలు చేయకుండా, కోర్టులు ఎన్ని నిర్ణయాలు చేసినప్పటికీ పాలకవర్గాలు అమలు చేయడం లేదని వారు అన్నారు. అరకోరా జీతాలతో కుటుంబాలు నడవలేక కనీసం రోజుకి రూ 300 కూలీకి మందం గిట్టక ఉన్న స్థితి ఉందన్నారు. స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ వర్కర్లు, ఔట్సోర్సింగ్ వర్కర్ల పేరుతో కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హక్కుల కోసం పోరాటం చేస్తే జీతాలు పెంచమని అడిగితే శాంతియుతంగా ఉద్యమాలు కొనసాగిస్తుంటే లాఠీలతో సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయంగా కేసులు బనాయించి కోర్టులకు లాగుతున్నారని వారు అన్నారు .అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలో వచ్చాక మరో మాట మాట్లాడుతూ కార్మికులకు మోసం చేస్తున్నారని వారు అన్నారు వివిధ రంగాలలో, సంస్థలలో పరిశ్రమలలో కార్పొరేట్ కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులకు పని గంటలు పెంచి శ్రమను దోచుకుంటూ వేతనాలు అతి తక్కువ ఇస్తున్నారన్నారు. శ్రమ దోపిడీ చేసే వారికి అనుకూలంగా విధానాలు అవలంబిస్తున్నారని, అటువంటి విధానాలపై కార్మిక వర్గం చైతన్యంతో ఆలోచనలు చేసి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సింగరేణి కాంట్రాక్టు కార్మికులు, హాస్టల్,డైలీ వేజ్ ,ఔట్సోర్సింగ్, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనాలు, బేకరీ ,స్వచ్ఛ, మిత్ర ,ఆటో, బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి ,ఆర్టీసీ షాప్ ఎంప్లాయిస్ తదితర ప్రభుత్వ ప్రైవేటుసంస్థలలో పనిచేస్తున్న కార్మికులను పట్టించుకోకుండా పర్మనెంట్ ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాంట్రాక్టు కార్మికులతోనే పనిని చేపిస్తూ అధిక లాభాలు గడిస్తున్న తీరుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని వారన్నారు . ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూ సాధించుకున్న కార్మిక చట్టాలని నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చి హక్కులను హరించి వేస్తున్నారని వారన్నారు . నాలుగు లేబర్ కోడ్ లకువ్యతిరేకంగా గల్లీ నుండి ఢిల్లీ దాకా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అటువంటి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించకపోతే సమాజ గమనానికి ప్రమాదం వస్తుందని




వారు అన్నారు. అటువంటి ప్రమాదాలను ముందుగానే గుర్తించి కార్మిక వర్గ పోరాటాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోట్లను వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించిన చరిత్ర ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని వారు అన్నారు. స్థానికంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటిని పరిష్కారం కోసం కార్మికుల వెన్నంటే ఉంటూ అందరికీ అండగా ఉంటున్న సిఐటియు సంఘంలో అందరూ సభ్యులుగా చేరి పోరాటాలకు రూపకల్పన చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ దొడ్డ రవికుమార్. సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పి తులసిరామ్ శ్రామిక మహిళా కే సత్య. భాను రమ్య అచ్చమ్మ విజయ చుక్కమ్మ లక్షి మహేశ్వరి వెంకట నరసమ్మ కుర్మయ్య రాజేష్ కేటీపీఎస్ నాయకులు అంకిరెడ్డి, నరసింహారావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి

- సింగరేణి కాంట్రాక్టు కార్మికుడికి ఘోర ప్రమాదం
- ఇల్లందు బంగ్లోస్ వద్ద ప్రత్యేక షెడ్డు ఏర్పాటు చేయాలి
- భూక్యా రమేష్ డిమాండ్
- లక్ష్మీనారాయణ ను పరామర్శించిన నేతలు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుడిగా గత 15 సంవత్సరాల నుండి పని చేస్తున్న లక్ష్మీనారాయణ గురువారం ఇల్లందు బంగ్లోసు వద్ద పనికి వెళ్తుంటే కారు డి కొట్టి భారీ యాక్సిడెంట్ జరిగిందని ఈ యాక్సిడెంట్ లో ఎడమకాలు కింది భాగం విరిగి ఘోర ప్రమాదం జరిగిందని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ వివరించారు. దీనికి కారణం సింగరేణి యాజమాన్యమైన అని అన్నారు. గత అనేక రోజుల నుండి గేటు వద్దనే కార్మికులందరికీ అటెండెన్స్ వేస్తూ పనులను పురమాయిస్తూ సూపర్వైజర్లు కాంట్రాక్టర్లు రోడ్డుకు దగ్గరగానే విధులను నిర్వర్తిస్తూ ఉంటున్నారనీ తెలిపారు. కార్మికుల రక్షణ కోసం ఒక షెడ్డును నిర్మించి దాంట్లో ఒక రూమును కేటాయించాలని అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ సరైనటువంటి స్పందన లేదని ఆయన అన్నారు . సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయమంటే యాజమాన్యం సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. నిర్లక్ష్య వైఖరి వల్లనే ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సింగరేణి ఆసుపత్రికి సిఐటియు నాయకులు వెళ్లి లక్ష్మీనారాయణ వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఓదార్చారు. సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి తగిన వైద్య సహాయానికి అయ్యే ఖర్చు మానవతా దృక్పథంతో ఇవ్వాలని వారు కోరారు. వెంటనే సింగరేణి యాజమాన్యం స్పందించి వైద్యానికి సంబంధించినటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మంచి వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. యాక్సిడెంట్కు కారణమైన కారు డ్రైవర్ని వెంటనే పోలీసులు అరెస్టు చేసి లక్ష్మీనారాయణ కుటుంబానికి తగిన సాయం అందించేలా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. పరామర్శ చేసిన వారిలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భాస్కర్ , గిరిబాబు పాల్గొన్నారు.

# ఈనెల 27న కొత్తగూడెంలో జరిగే టియూసిఐ జిల్లా క్లాసులను జయప్రదం చేయండి

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

పాల్వంచలో స్థానిక ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియూసిఐ ఆఫీస్ లో టియూసిఐ పాల్వంచ ఏరియా కమిటీ సమావేశం వేల్పుల.రమేష్ అధ్యక్షత న జరిగింది. ఈ సమావేశం లో టియూసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధి, కార్మికుల పాత్ర రెండు విడదీయలేనిది అని, కార్మిక వర్గం లేకుండా ఈ ప్రపంచం ఒక్క క్షణం కూడా మనుగడ సాగించలేదని, ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న.దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూ, వారికి పనికి తగిన వేతనం, సమాజంలో గౌరవం ఇస్తున్నారన్నారు. కానీ మనదేశంలో కార్మికుల శ్రమకు తగ్గ ఫలితాన్ని అటుంచి కనీస వేతనాలు కూడా అమలు చేయకుండా అడుగడుగున అవమానాలకు గురిచేస్తున్నారన్నారు.మూడోసారి అధికారం చేపట్టిన బీ జే పీ మోడి ప్రభుత్వం ఈ దేశ సంపదను, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టిపెట్టుటకు కంకణం కట్టుకుందనీ అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల 8 గంటల పనివిధానాన్ని రద్దుచేసి, 12 గంటల పనివిధానాన్ని తెచ్చి కార్మికులతో వెట్టిచాకిరి చేయించాలని చూస్తోందన్నారు.బీ జే పీ పాలిత రాష్ట్రాల్లో యదేచ్ఛగా అమలుచేస్తున్నారు. మన రాష్ట్రం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం వైఖరిని అవలంబిస్తూ జీవో నెంబర్ 282 తెచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మిక వర్గం పైన ఉందన్నారు. ఈ నేపథ్యంలో గత 40 ఎండ్లగా టియూసిఐ కార్మిక వర్గం సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించిందన్నారు, అందులో



భాగంగానే కార్మికులకు ఉన్న హక్కుల, చట్టాల గురించి పాలక వర్గాలు అవలంబిస్తున్న విధానాల పట్ల, అవగాహన కోసం, వారిని మరింత చైతన్యం పరచడం కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియూసిఐ) జిల్లా కమిటీ.ఆధ్వర్యంలో ఈ నెల 27 న కొత్తగూడెం లోని ఉర్దూ ఘర్ లో క్లాసులు నిర్వహిస్తుందన్నారు. ఈ క్లాసులకు ముఖ్య అతిథిగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య గారు ప్రారంభ ఉపాన్యాసం చేస్తారని, కార్మిక చట్టాలు, నిర్మాణం, పని, విధానం అంశం పైన టియూసిఐ రాష్ట్ర అధ్యక్షులు కే సూర్యం క్లాస్ బోధిస్తారని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల అంశం పైన కెచ్చల రంగారెడ్డి సిపిఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి గారు బోధిస్తారని అన్నారు. ఈ జిల్లాలోని సంఘటిత రంగం, అసంఘటిత రంగంలో ఉన్న కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టియూసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, టియూసిఐ పాల్వంచ ఏరియా కమిటీ నాయకులు ఓరుగంటి శ్రీను, గడ్డం నాగరాజు, కీసర వెంకటేష్, కన్నారావు కుంజా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు.

**-పెద్దమ్మతల్లి ఆలయంలో ఘనంగా కార్తీకమాసోత్సవం**

శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామి వారికి అభిషేకములు శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు కార్తీకమాసం సందర్భంగా నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి పంచామృతములతో అభిషేకములు, లక్ష బిల్వార్చన అనంతరం హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించినారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కీలక ఖనిజాభివృద్ధి కమిటీలో సింగరేణి చైర్మన్

- నీతి ఆయోగ్ నియమించిన పలు ఖనిజ పరిశ్రమలలో సింగరేణికి అగ్రస్థానం

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**

దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న కీలక ఖనిజాలను గుర్తించడం, అన్వేషణ జరపడం ఉత్పత్తి చేయడం కోసం ఒక జాతీయ స్థాయి కమిటీని నీతి ఆయోగ్ నవంబర్ 19వ తేదీన నియమించింది. ఈ కమిటీకి చైర్మన్ గా ఐఐటి- ఐ ఎస్ ఎం సంస్థ అడ్వైజర్ (మినరల్స్) డాక్టర్ డీకే సింగ్ ను, కమిటీ సభ్యులుగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్ (ఐ.ఎం.ఎం.టి) డైరెక్టర్, సింగరేణి సంస్థ చైర్మన్ తో పాటు నైవేలీ లిగ్నైట్ కంపెనీ, కోల్ ఇండియా, గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ల చైర్మన్ లు ఇంకా పలు పరిశ్రమల విభాగాల నుండి మరో ఆరుగురిని సభ్యులుగా నియమించారు.ఈ కమిటీ ఉద్దేశాన్ని నీతి ఆయోగ్ వివరిస్తూ 21వ దశాబ్దంలో కీలక ఖనిజాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ముఖ్యంగా ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్లలోనూ, గనుల్లోనూ, థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడుతున్న ఫ్లై యాష్, బాటమ్ యాష్ లోనూ, బొగ్గు సీముల్లో ఉన్న కనీసం 10 రకాల కీలక ఖనిజాలను గుర్తించడానికి, దేశంలో కనీసం 20 ప్రదేశాలలో ఉన్న కీలక ఖనిజాల ఉనికిని తెలుసుకొని సత్వరమే అక్కడి శాంపిల్స్ ని పరిశీలించడం,అన్వేషణ జరిపించడం, ఉత్పత్తికి గల అవకాశాలను పరిశీలించడం వంటివి ఈ కమిటీ వారు అధ్యయనం చేయాల్సి ఉంటుందని, అధ్యయన నివేదికను ఏడాదిలోగా సమర్పించాలని కూడా పేర్కొంది.నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత ప్రోత్సహించే విధంగా ఈ కమిటీ చురుకుగా పనిచేయాలని సూచించింది. కీలక ఖనిజాల లభ్యత, విస్తరణ ఎంత ఉంది అనేది గుర్తించి, అనంతరం శాంపిల్ అనాలసిస్ జరిపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కీలక ఖనిజాల ఉనికి నిర్ధారించబడినట్లైతే, పరిశ్రమల వారు సొంతగా కానీ లేదా ఉమ్మడి భాగస్వామ్యంతో, ఇతరులతో కలిసి గాని ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీనిపై లోతుగా అధ్యయనం చేసి సంపూర్ణ నివేదికను 12 నెలల లోగా సమర్పించమని నీతి ఆయోగ్ కోరింది. సింగరేణి సంస్థ ఇప్పటికే కీలక ఖనిజాల రంగంలో దూకుడుగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో, సింగరేణి చైర్మన్ను జాతీయ కీలక ఖనిజాల కమిటీలో సభ్యునిగా నియమించారు.కీలక ఖనిజాల అన్వేషణ, అధ్యయనం, భవిష్యత్ అవసరాల అంచనా, మరియు వ్యూహాత్మక



ప్రణాళికల విషయంలో సింగరేణి సంస్థ చురుకుదనం, ముందడుగు చూపినందువల్లే ఈ ప్రాధాన్యత లభించినట్లు భావిస్తున్నారు.దేశ కీలక ఖనిజ ప్రణాళికలను వేగవంతం చేయడంలో, స్వదేశీ వనరుల అభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో సింగరేణి పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, ఈ నియామకం సంస్థ ప్రతిష్టను మరింత పెంచనుంది.